# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

సంపుటి : 14 సంచిక : 347 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 6-12-2025 పేజీలు : 12 వెల రూ.3/


## మన దేశంలో హిందువులకే అవమానాలు

- తిరుప్పరన్‌కుండ్రంలో కార్తీక దీపం వెలిగించడంలో అడ్డంకులు
- కోర్టులో గెలిచినా ఆచారాన్ని కోల్పోయామన్న పవన్
- హిందువులను చులకనగా చూస్తున్నారన్న ఆవేదన
- ఆలయాల నిర్వహణకు సనాతన ధర్మ రక్షా బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్
- కులం, ప్రాంతం పేరుతో విడిపోతే హిందూ ధర్మానికి నష్టమని వెల్లడి

వివరాలు 2



## పండుగలా మెగా పీటీఎం..

- విద్యార్థులతో ముచ్చటించిన సీఎం చంద్రబాబు
- పార్వతీపురం మన్యం జిల్లా భామినిలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్
- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ప్రారంభం
- ప్రభుత్వ పాఠశాలల్లో క్లిక్కర్ విధానానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం
- విద్యార్థులు, తల్లిదండ్రులతో ముఖాముఖి నిర్వహించిన సీఎం, మంత్రి లోకేశ్
- విద్యార్థుల ప్రదర్శనలు, నైపుణ్యాలను అభినందించిన ముఖ్యమంత్రి




**పార్వతీపురం**

పార్వతీపురం మన్యం జిల్లా భామిని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన 'మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ (పీటీఎం)' పండుగ వాతావరణంలో ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై, రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం రెండు కీలక కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించారు. విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌తో కలిసి ఆయన 'గ్యారంటీడ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్)', 'క్లిక్కర్' విధానాలకు శ్రీకారం చుట్టారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో నేరుగా సంభాషించారు. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ యాప్ పనితీరును మంత్రి లోకేశ్ సీఎంకు వివరించారు. ఈ యాప్ ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, వారి ప్రోగ్రెస్ రిపోర్టులను చంద్రబాబు పరిశీలించారు. అనంతరం తరగతి గదిలో వీడియో ప్రదర్శించి 'క్లిక్కర్' విధానం ద్వారా విద్యార్థుల అభ్యసన స్థాయిని అంచనా వేశారు. ఈ

మిగతా 2

## తిరుమల కొండపై డ్రోన్ కలకలం..

వివరాలు 2

తిరుమల శిలాతోరణం వద్ద డ్రోన్ ఎగరేసిన జంట మూడంచెల భద్రతను దాటుకుని డ్రోన్ తెచ్చిన వైనం



## గడీల పాలన కాదు.. ప్రజా పాలన

- గత పాలకులు దోసుకొని దాచుకున్నారు
- అభివృద్ధికి పాటలు వేస్తున్నాం
- యువత రాజకీయాల్లో కాకుండా ఉద్యోగాల వైపుకు వెళ్లాలి
- భవిష్యత్ చదువుకునోళ్లదే..
- నర్సంపేటకు వరాల జల్లు కురిపించిన సీఎం
- ఇండ్లు కడితే కమీషన్ రాదని.. ఆ కమిషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు
- గత కేసిఆర్ ప్రభుత్వంపై పొంగులేటి ఆరోపణలు పేదవాళ్లుకు చేరువలో ఇందిరమ్మ పాలన
- నర్సంపేట విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



**నర్సంపేట, డిసెంబర్ 5**

తెలంగాణ రాష్ట్రంలో గడిల పాలన పోయి ప్రజాపాలన వచ్చిందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.గత పాలకులు అభివృద్ధికి దోహదపడ కుండా దోచుకుని దాచుకున్నారని సీఎం ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవ సభలలో భాగంగా వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్షతన ప్రజా విజయోత్సవ సభను శుక్రవారం నిర్వహించారు. 508.84 కోట్ల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ ,దనసరి సీతక్క, ఎంపీ బలరాం నాయక్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు తో కలిసి శంకుస్థాపనలు

మిగతా 2



## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- సోనియా గాంధీ సందేశం రాష్ట్ర అభివృద్ధిలో ఈ సదస్సు కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం
- కీలక ప్రాజెక్టులు, ప్రణాళికల్లో భాగస్వాములు కావాలనుకునే వారికి ఈ సదస్సు వేదిక అన్న సోనియా గాంధీ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోనియా గాంధీ అభినందనలు

వివరాలు 2

## శాంతిపక్షానే భారత్.. పుతిన్‌కు మోదీ స్పష్టీకరణ



ఉక్రెయిన్ సంక్షోభం మొదలైనప్పటి నుంచి పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచి ప్రతి విషయాన్ని తమతో పంచుకుందని మోదీ అన్నారు. ఇరుదేశాల మధ్య నమ్మకం అనేది గొప్ప బలమని, ఇదే విషయాన్ని తాము పదేపదే చెబుతూ వచ్చామని, ప్రపంచానికి కూడా తెలియజేశామని అన్నారు.

2



2

## నా కొడుకైనా తప్పు చేస్తే శిక్ష తప్పదు

- మంత్రి పొంగులేటి
- తమ కుటుంబ సంస్థ రాఘవ కన్‌స్ట్రక్షన్‌పై కేసుపై పొంగులేటి స్పందన

# పండుగలా మెగా పీటీఎం..

మొదటిపేజీ తరువాయి

విధానం కోసం 2,300 వీడియోలు సిద్ధం చేసినట్లు మంత్రి లోకేశ్ తెలిపారు.
కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పాఠశాలలోని స్పోర్ట్స్ రూమ్, స్కిల్ అండ్ లెర్నింగ్, స్టెమ్ ల్యాబ్‌లను సందర్శించి విద్యార్థుల ఆవిష్కరణలను, ప్రాజెక్టులను ఆసక్తిగా తిలకించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖి నిర్వహించి, పాఠశాల పనితీరు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు.నైతిక విలువలు, పరిసరాల పరిశుభ్రత, ఆత్మరక్షణపై ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి.బాబురావు పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం 6వ తరగతి విద్యార్థి కేదార్ సాయి నైతిక విలువలను పద్యాల రూపంలో చెప్పడం ఆకట్టుకుంది. పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర, నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల్య వివాహాలపై ఇంటర్ సెకండియర్ విద్యార్థిని సీహెచ్ శోభారాణి ప్రసంగం అందరినీ ఆలోచింపజేసింది. అనంతరం బాలికల ఆత్మరక్షణను వివరిస్తూ 6 నుంచి 12వ తరగతి విద్యార్థినులు బేసిక్ సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ ను పదర్శించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ రాష్ట్ర కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజు, సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, మన్యం జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి, భామిని ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.బాబూరావు, పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ వానపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్...

తెలంగాణలో జరగనున్న రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌పై కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ స్పందించారు. రాష్ట్ర అభివృద్ధిలో ఈ సమ్మిట్ కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఆమె సందేశం పంపించారు. రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, ప్రణాళికల్లో భాగస్వాములు కావాలనుకునే వారికి ఈ సదస్సు వేదికగా నిలుస్తుందని అన్నారు.
అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ వ్యవసాయాభివృద్ధి ప్రాజెక్టులకు సమ ప్రాధాన్యం ఇచ్చేలా మూడంచెల వ్యూహంతో తెలంగాణ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలోని మానవ, సహజ వనరులు, ప్రజల వ్యాపార, సాంకేతిక నైపుణ్యాలు, అంతర్జాతీయ ప్రతిభ అభివృద్ధికి ఈ సదస్సు మరింత తోడ్పడుతుందని అన్నారు.ఈ నెల 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సును నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోనియా గాంధీ అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషి విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు.

# నా కొడుకైనా తప్పు చేస్తే శిక్ష తప్పదు

తప్పు చేస్తే తన కుమారుడైనా శిక్షకు అర్హుడేనని, చట్టం ముందు అందరూ సమానమేనని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. తన కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థపై నమోదైన భూ వివాదం కేసుకు సంబంధించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.కొంతకాలం క్రితం, ప్రైవేటు వ్యక్తులకు చెందిన భూమిలోకి జేసీబీలతో ప్రవేశించి కూల్చివేతలకు పాల్పడ్డారనే ఆరోపణలతో రాఘవ కన్‌స్ట్రక్షన్‌పై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాక్ష్యాధారాలతో కూడిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు దాడి, దౌర్జన్యం కింద కేసు నమోదు చేశారు.ఈ విషయంపై అధికారులతో జరిగిన ఓ సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, "తప్పు చేసినప్పుడు నేను అయినా, నా కొడుకు అయినా శిక్ష అనుభవించాల్సిందే. ప్రతిపక్షాలు కేసులు పెట్టించాయని చెప్పడం సరికాదు. మేము ప్రభుత్వంలో ఉన్నామని నా కుమారుడిపై కేసు నమోదు చేయవద్దని చెప్పే ఉద్దేశం మాకు లేదు" అని అన్నారు. కేసు నమోదైన తర్వాత విచారణలో నిజ నిర్ధారణ జరుగుతుందని, తప్పు తేలితే చట్ట ప్రకారం శిక్ష పడుతుందని ఆయన వివరించారు. ఒకవేళ ఆరోపణల్లో నిజం లేకపోతే, వార్తలు రాసిన వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని మంత్రి వ్యాఖ్యానించారు.

# తిరుమల కొండపై డ్రోన్ కలకలం... పోలీసుల అదుపులో ఎన్నారై భక్తులు

**తిరుమల శిలాతోరణం వద్ద డ్రోన్ ఎగరేసిన జంట**
**మూడంచెల భద్రతను దాటుకుని డ్రోన్ తెచ్చిన వైనం**
**ఎన్నారైలని అదుపులోకి తీసుకున్న విజిలెన్స్**
**ఆగమశాస్త్ర నిబంధనలకు విరుద్ధంగా ఘటన**
**గతంలోనూ ఇలాంటి ఘటనలు**

తిరుమల పుణ్యక్షేత్రంలో మరోమారు డ్రోన్ కెమెరా కలకలం సృష్టించింది. అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే కొండపైకి ఇద్దరు భక్తులు డ్రోన్‌ను తీసుకురావడం, దానిని యథేచ్ఛగా ఎగురవేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటన టీటీడీ భద్రతా వైఫల్యాన్ని మరోసారి ఎత్తిచూపింది.వివరాల్లోకి వెళితే... అర్జున్ దాస్, సులక్షణ దాస్ అనే ఇద్దరు ఎన్నారై భక్తులు తిరుమలకు డ్రోన్ కెమెరాను తీసుకువచ్చారు. అలిపిరి వద్ద ఉండే మూడంచెల భద్రతా తనిఖీ వ్యవస్థను దాటుకుని దీనిని కొండపైకి తీసుకెళ్లడం గమనార్హం. అనంతరం శిలాతోరణం సమీపంలో ఆ భక్తుడు డ్రోన్‌ను గాల్లోకి ఎగురవేశారు. దీనిని గమనించిన స్థానికులు, ఇతర భక్తులు వెంటనే టీటీడీ విజిలెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు.హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న విజిలెన్స్ అధికారులు డ్రోన్‌ను ఎగరేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారిని ఇస్కాన్‌కు చెందిన ఎన్నారైలుగా గుర్తించారు. డ్రోన్ కెమెరాను స్వాధీనం చేసుకుని, అందులో రికార్డయిన దృశ్యాలను పరిశీలిస్తున్నారు. అనంతరం నిందితులను విచారణ నిమిత్తం పోలీసులకు అప్పగించారు.
ఆగమశాస్త్రం ప్రకారం శ్రీవారి ఆలయంపై ఎలాంటి వస్తువులు, విమానాలు ఎగరడంపై పూర్తి నిషేధం ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా కూడా తిరుమలలో డ్రోన్లపై నిషేధం విధించారు. అయినప్పటికీ గతంలోనూ ఇలాంటి ఘటనలు పలుమార్లు జరిగాయి. పటిష్ఠమైన భద్రత ఉందని చెబుతున్నప్పటికీ, డ్రోన్లు, మొబైల్ ఫోన్లు ఆలయం వద్దకు చేరుతుండటంపై భక్తుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా టీటీడీ కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మన దేశంలో హిందువులకే అవమానాలు

## పవన్ కల్యాణ్ ఆవేదన

భారతదేశంలో హిందువులు తమ మత విశ్వాసాలను ఆచరించేందుకు న్యాయపోరాటాలు చేయాల్సి రావడం విచారకరమని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడులోని తిరుప్పరన్‌కుండ్రం కొండపై కార్తీక దీపం వెలిగించే విషయంలో కోర్టు అనుమతి ఉన్నప్పటికీ, అధికారులు అడ్డుకోవడంపై ఆయన స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆలయాల వ్యవహారాలను భక్తులే పర్యవేక్షించేలా "సనాతన ధర్మ రక్షా బోర్డు"ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు.
"తిరుప్పరన్‌కుండ్రం, ఆరు సుబ్రహ్మణ్య క్షేత్రాలలో మొదటిది. అక్కడ కార్తీక మాసంలో కొండపై దీపాలు వెలిగించడం హిందువుల ప్రాచీన సంప్రదాయం. ఈ రోజు భారతదేశంలో హిందువులు తమ విశ్వాసాలను ఆచరించడానికి, సంప్రదాయాలను పాటించడానికి న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి రావడం బాధాకరం, విచారకరం. ఒక నిర్ణయాత్మకమైన న్యాయపోరాటంలో గెలిచిన తర్వాత కూడా, భక్తులు తమ సొంత ఆస్తిపై ఒక చిన్న, శాంతియుతమైన ఆచారాన్ని కూడా పాటించలేకపోతే, ఇక ఈ దేశంలో వారికి రాజ్యాంగబద్ధమైన న్యాయం ఎక్కడ లభిస్తుంది?
భారతదేశంలోని హిందువులందరూ ఒక కఠోర నిజాన్ని అర్థం చేసుకోవాలి. దీపం వెలిగించే హక్కు మనకే ఉందని చెన్నై హైకోర్టు మొదట సింగిల్ జడ్జి ద్వారా, ఆ తర్వాత ఉన్నత ధర్మాసనం ద్వారా ధృవీకరించింది. చట్టపరంగా మనం గెలిచాం. కానీ ఆచరణలో మాత్రం సర్దుకుపోవాల్సి వచ్చింది.
మిమ్మల్ని మీరే ప్రశ్నించుకోండి. ఏ మతపరమైన పండుగనైనా ఒక వారం ఆలస్యంగా జరుపుకోగలరా? ఒక పవిత్రమైన రోజు వేడుకను వేరే సమయానికి మార్చగలరా? లేదు. ఎందుకంటే మతపరమైన సమయం, క్యాలెండర్ల పవిత్రత చర్చించలేనివి.
అయినా సనాతన ధర్మానికి సంబంధించిన ఆ పవిత్రమైన కార్తీక దీపపు క్షణం దొంగిలించబడింది. అది శాశ్వతంగా మాయమైపోయింది. ఎందుకంటే హిందువులను చులకనగా తీసుకుంటున్నారు. ప్రభుత్వాలు, అధికారులు, ఎన్జీవోలు, మేధావులమని చెప్పుకునే బృందాలు.. ఇలా ఎవరైనా సరే, నష్టాన్ని అంగీకరించి సర్దుకుపోయేది మాత్రం ప్రతిసారీ హిందువులే. మనం హక్కును సాధించుకున్నాం, కానీ ఆచారాన్ని కోల్పోయాం. ఈ పునరావృత, వ్యవస్థాగత తిరస్కరణ కారణంగా, కేవలం కోర్టు విజయాలు మాత్రమే కాకుండా అంతకుమించి డిమాండ్ చేయాల్సిన సమయం వచ్చింది. భక్తులే తమ దేవాలయాలు, మతపరమైన వ్యవహారాలను చురుకుగా నిర్వహించే 'సనాతన ధర్మ రక్షా బోర్డు' మనకు అవసరం.
హిందూ సంప్రదాయాలను, ఆచారాలను అపహాస్యం చేయడం కొన్ని సమూహాలకు పరిపాటిగా మారింది. ఇతర మతాల కార్యక్రమాల విషయంలో వారు అదే ధైర్యం చేయగలరా?
హిందువులకు ఆర్టికల్ 25 ప్రాథమిక హక్కు కాకుండా, ఐచ్ఛిక హక్కుగా మారిందా? ఒక పోలీస్ కమిషనర్ లేదా జిల్లా మేజిస్ట్రేట్ నిర్దిష్ట హైకోర్టు ఆదేశాలను ఏకపక్షంగా రద్దు చేయగలరా? చట్టబద్ధమైన భూమిలో దీపం వెలిగించడం 'హానిచేయని మతపరమైన చర్య' అని హైకోర్టు నిర్ధారించినప్పుడు, ఈ ఆచారం మత సామరస్యానికి ముప్పు అని ఎవరు, ఏ చట్టపరమైన యంత్రాంగం ద్వారా నిర్ణయిస్తారు? హిందూ మత సంస్థల శాఖ (%ఎ=ఉజజు%) అధికారులు నిలకడగా హిందూ భక్తుల ప్రయోజనాలకు, ఆలయ సంప్రదాయాలకు వ్యతిరేకంగా ఎందుకు వ్యవహరిస్తున్నారు? వారెలా జవాబుదారీతనం నుంచి తప్పించుకుంటున్నారు?
మతపరమైన సమస్యలు తలెత్తినప్పుడు అబ్రహామిక్ మతాలను (అరేబియా మూలాలున్న మతాలు) అనుసరించేవారిలో ఉన్న ఐక్యతా స్ఫూర్తిని, సంఘీభావాన్ని హిందువులు గమనించాలి. వారు తమ విశ్వాసం కోసం జాతి, ప్రాంతీయ, భాషా భేదాలను అధిగమిస్తారు.
హిందువులు కులం, ప్రాంతం, భాషా అడ్డంకులతో విడిపోయి ఉన్నంత కాలం, హిందూ మతం, దాని ఆచారాలపై అపహాస్యాలు, అవమానాలు కొనసాగుతూనే ఉంటాయి. మన దేశంలోని హిందువులు హిందూ ధర్మం (తమిళంలో ఆరం) స్ఫూర్తితో ఒక ఉమ్మడి కనీస కార్యక్రమం కింద ఏకం కాకపోతే, ఈ స్ఫూర్తి నశించిపోతుంది.
కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, కామాఖ్య నుంచి ద్వారక వరకు ఉన్న ప్రతి హిందువు తమ సొంత గడ్డపై హిందువులు ఎదుర్కొంటున్న అవమానాలపై మేల్కొనే రోజు వస్తుందని నేను ఆశిస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# గడీల పాలన కాదు.. ప్రజా పాలన

మొదటిపేజీ తరువాయి

చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకులు దోచుకుని గడీలలో దాచుకుంటే రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులను చేస్తున్నట్లు- తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని గత కెసిఆర్ ప్రభుత్వంపై మండిపడ్డారు. మహిళలను కోటీ-శ్వరులను చేయడం కోసం వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, కోటి మంది ఆడబిడ్డలకు గ్రామీణ ఆడబిడ్డలకు 65 లక్షల చీరెలు అందించ మరో 35 లక్షల చీరే సార అందజేస్తున్నామని తెలుపుతూ కార్పొరేషన్, మున్సిపాలిటీ- పరిధిలో ఉన్న ఆడబిడ్డలకు 35 లక్షల చీరలను, ప్రస్తుతం ఆగిపోయిన చీరలను మొత్తం 1 కోటి చీరలను ఎన్నికల కోడ్ అనంతరం ప్రతి ఆడబిడ్డకు అందజేస్తామని నర్సంపేట వేదికగా ప్రకటించారు.రేషన్ కార్డులను అందించి ప్రజలను పేద ప్రజలకు ఆకలి బాధ నుండి విముక్తులను చేసినట్లు- వివరించారు. 16 వేలకోట్ల మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. వరంగల్ జిల్లాలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని మొండి చేయి చూపాడని, తెలంగాణ రాష్ట్రంలో 22.500 కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం చేపట్టినట్లు- తెలిపారు. వరి వేస్తే ఉరి అన్న అంటే వారి పండించి రాష్ట్రాలలో మొదటి స్థానం తెలంగాణకే దక్కిందన్నారు.1.56 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామని అలాగే సన్నధాన్యానికి 500 బోనస్ ఇస్తున్నట్లు- తెలిపారు.1.10 కోట్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందిస్తున్నట్లు- సీఎం పేర్కొన్నారు. ఈ సన్న బియ్యంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఏడాదికి 13 వేల కోట్ల భారమవుతున్న ప్రజలకు కడుపునిండా భోజనం పెట్టడమే ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ధ్యేయమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వరంగల్ నగరం హైదరాబాద్ తో పోటీ- పడుతున్నదని హైదరాబాదులోని ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు అందుతున్నాయో వరంగల్ ప్రజలకు కూడా అందే విధంగా ఔటర్ రింగురోడ్డు, అండర్ డ్రైనేజ్ వరంగల్ విమానాశ్రయం ఏర్పాటు- చేయడం జరుగుతుందని సీఎం ప్రకటించారు. ఎన్నికలు ఏవైనా గ్రామాల అభివృద్ధికి పాటు-పడే వ్యక్తిని ఎన్నుకోవాలని దానికి ప్రజలు సమర్థంగా ఉండాలని సూచించారు. గ్రామాలు అభివృద్ధి చెందుతేనే జిల్లాలు అభివృద్ధి చెందుతాయని జిల్లాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని ఆ తర్వాత దేశం కూడా అభివృద్ధి బాటలో పయనిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గ్రామ అభివృద్ధి సాధించాలంటే అన్నింటిని సక్రమమైన పద్ధతిలో నిర్వహించాలని లేనిపక్షంలో అభివృద్ధికి దోహదపడే నిధులు నిలిచిపోతాయని సూత్రప్రాయంగా తెలిపారు. నిధులు సాధించడం కోసం ఢిల్లీ-కై-న వెళ్ళుతానన్నారు. ప్రస్తుత యువత రాజకీయాల్లోకి వెళ్లకుండా చదువుపై దృష్టి పెట్టి ఉద్యోగాల వైపుకు వెళ్లి తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. గ్రామాల్లో యువత పోటీ- పరీక్షలలో పోటీ-పడాలని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని లేనిపక్షంలో ప్రైవేటు-ఉద్యోగాలైనా సాధించుకోవాలని అన్నారు. ప్రస్తుతం చదువుకున్నాడే ధనవంతుడు భవిష్యత్ చదువుకున్నల్లదే అందుకు రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తున్నదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గత జూబ్లీహిల్స్ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ కే సీటు-అంటూ ప్రగల్బాలు పలికిన ఒక నాయకునికి పాతికవేల ఓట్ల తో ఆ పార్టీని బొందపెట్టారని సీఎం ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో ఎన్నికలు ఏవైనా ప్రతిపక్షాలకు సలాకుతో వాత పెట్టాలని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలు ఉన్నవారే ఎన్నికల్లో పాల్గొనాలని చెప్పారు. నర్సంపేట నియోజకవర్గా నికి వచ్చే 2026 ఆర్థిక సంవత్సరం మొదట్లో 3500 ఇస్తామని అందుకుగాను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గ అభివృద్ధి పాటు- నర్సంపేట పట్టణాన్ని అభివృద్ధి చేయడం కోసం ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు- చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

**ప్రజల ఆశీర్వాదం తోటే ఇంద్రమ్మ రాజ్యం వచ్చింది : మంత్రి పొంగులేటి .**

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, పౌర సంబంధాల శాఖ మంత్రి, వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూప్రజల ఆశీర్వాదాలతో ఇందిరమ్మ పాలన వచ్చిందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని తప్పకుండా నెరవేర్చుతున్నామని పేర్కొన్నారు.ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణల చేసినా ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి ఆపేది లేదని తేల్చిచెప్పారు. ప్రస్తుతం ఇందిరమ్మ పాలనలో అభివృద్ధి సాధిస్తూ ప్రపంచ దేశాలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోటీ- పడుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల కూటీ- నుండి ప్రజా ప్రభుత్వం పేదవాళు ౖకు చేరువలో ఇందిరమ్మ పాలన అభివృద్ధి వైపుకు సాగుతున్నదని మంత్రి పొంగులేటి తెలిపారు. గత కెసిఆర్ ప్రభుత్వం ఇండ్లు కడితే కమీషన్ రాదని ఆ కమిషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని ఆరోపించారు. నేడు ఆ కమిషన్లకు కక్కుర్తి పడకుండా పేద ప్రజలకు విడతల వారిగా ఆత్మగౌరవంగా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామని అన్నారు.పేదవాళ్లను వెన్నుతడుతున్న ప్రభుత్వానికి అండగా ఎన్నికల్లో అండగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# శాంతిపక్షానే భారత్.. పుతిన్‌కు మోదీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ:

శాంతిపక్షానే భారత్ నిలుస్తుందని, ఉక్రెయిన్ సంక్షోభాన్ని శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సహకరిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ తో శుక్రవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ప్రధాని పాల్గొన్నారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ, దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉందని, దౌత్యం ద్వారానే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాలను పరిష్కరించుకుంటారనే నమ్మకం తనకు ఉందని చెప్పారు. భారత్, రష్యా కలిసి ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిద్దామని పుతిన్‌తో అన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం మొదలైనప్పటి నుంచి పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచి ప్రతి విషయాన్ని తమతో పంచుకుందని మోదీ అన్నారు. ఇరుదేశాల మధ్య నమ్మకం అనేది గొప్ప బలమని, ఇదే విషయాన్ని తాము పదేపదే చెబుతూ వచ్చామని, ప్రపంచానికి కూడా తెలియజేశామని అన్నారు. ఇటీవల కాలంలో గ్లోబల్ నేతలతో తాను ఎప్పుడు మాట్లాడినా ఇండియా తటస్థం కాదనీ, ఇండియాకు స్పష్టమైన వైఖరి ఉందని, శాంతియుతంగా జరిగే ఏ పరిష్కారానికైనా తమ సపోర్ట్ ఉంటుందని చాలా స్పష్టంగా చెప్పామని మోదీ తెలిపారు.

**ఇంధన భద్రత కీలకం**

భారత్-రష్యా మధ్య భాగస్వామ్యానికి ఇంధన భద్రత అనేది బలమైన స్తంభం వంటిందని, పరస్పర లాభదాయక సహకారాన్ని తాము కొనసాగిస్తామని మోదీ చెప్పారు. సివిల్ న్యూక్లియర్ ఎనర్జీలో తమ భాగస్వామ్యం దశాబ్దాల నాటిదని, క్రిటికల్ మినిరల్స్ అంశంలోనూ పరస్పర సహకారం తప్పనిసరని అన్నారు. ఆర్థిక సహకారం పెంపునకు విజన్ 2023 డాక్యుమెంట్‌పై ఉభయదేశాలు సంతకం చేసినట్టు చెప్పారు. ఇండియా-రష్యా బిజినెస్ ఫోరంలోనూ ఈరోజు తామిరువురూ పాల్గొంటామని, ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసేందుకు ఇది వేదిక అవుతుందని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. కాగా, ఉక్రెయిన్‌తో శాంతియుత పరిష్కారానికి తాము పని చేస్తున్నట్టు పుతిన్ కూడా ప్రధాని మోదీకి తెలిపారు.కాగా, దీనికి ముందు పుతిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. తన పర్యటనలో భాగంగా రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పుతిన్ నివాళులర్పించారు. మోడ్రన్ ఇండియా వ్యవస్థాపకుల్లో ఒకరిగా, గొప్ప ఫిలాసఫర్‌గా, మానవతావాదిగా మహాత్మాగాంధీ నిలిచారని, ప్రపంచ శాంతికి ఎనలేని కృషి చేశారని పుతిన్ అక్కడి విజిటర్స్ బుక్‌లో రాశారు.
స్వేచ్ఛ, మంచితనం, మానవత్వంపై మహాత్మాగాంధీ ఆలోచన నేటికీ నిత్య నూతనమని గుర్తుచేసుకున్నారు.

# కుందూ నది పాత బ్రిడ్జిపై మరమ్మత్తుల పేరుతో లక్షల రూపాయల ప్రజా ధనం వృథా

### ఎస్ డి పి ఐ జిల్లా నాయకుల విమర్శలు






**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

కుందూ నది మీద కూలడానికి సిద్ధంగా ఉన్న పాత బ్రిడ్జికి మరమ్మత్తులు చేయడం కోసం లక్షల రూపాయల ప్రజా ధనాన్ని ఖర్చు చేయడం ఎంతవరకు సబబు అని ఎస్ డి పి ఐ నాయకులు ప్రశ్నించారు. నూతన బ్రిడ్జి పనులు ఇప్పటికే 95% పూర్తయ్యి ఉండగా, మిగిలిన 5% పనులను ఎందుకు ప్రారంభించడం లేదో నంద్యాల ఎమ్మెల్యే మరియు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రజలకు స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.నంద్యాల ఎఫ్ డి పి ఐ జిల్లా ఆఫీసులో జరిగిన మీడియా సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ "కూలిపోయే స్థితిలో ఉన్న పాత బ్రిడ్జిని కేవలం కాస్మొటికల్ మరమ్మత్తులతో నిలబెట్టాలని ప్రయత్నించడం ప్రజా ధన వృథా అవుతుంది అన్నారు. పాత బ్రిడ్జి పనులకు ఖర్చు చేసిన మొత్తం నిధులతోనే కొత్త బ్రిడ్జి మిగిలిన పనులను పూర్తిచేయవచ్చు అన్నారు. ఇది ఎందుకు విస్మరిస్తున్నారు? ఎందుకంటే%ౌ% నంద్యాల ఎమ్మెల్యే ఫరూక్ నిర్లక్ష్యం," అని విమర్శించారు.అదే ప్రభుత్వం పద్మావతి నగర్ రోడ్డును ఆరు నెలల్లో పూర్తి చేసింది కానీ 8 సంవత్సరాలుగా నూతన బ్రిడ్జిని పూర్తి చేయకపోవడం ప్రజల పట్ల అన్యాయం అని ఎజాస్ హుస్సేన్ అన్నారు."పద్మావతి నగర్ లో తిరిగే వాళ్లే మనుషులా? కుందూ నది బ్రిడ్జి మీద ప్రయాణించే ప్రజలు మనుషులు కారా?" అని ప్రశ్నించారు.నూతన బ్రిడ్జి పనులు ఆలస్యం అవుతున్న కారణాలను మీడియా సమక్షంలో మంత్రి ఫరూక్ ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు.అసెంబ్లీ అధ్యక్షులు వి. హనీఫ్ మాట్లాడుతూ "శిధిలస్థితిలో ఉన్న బ్రిడ్జిపై మరమ్మత్తులు చేయడం అనర్థం అని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే నూతన బ్రిడ్జి పనులు పునఃప్రారంభించాలని అన్నారు. లేనిపక్షంలో ఎందుకు పని చేయడంలో విఫలమయ్యారో ప్రజల ముందుకు వచ్చి జవాబు ఇవ్వాలి," అని అన్నారు.అసెంబ్లీ నాయకులు కరీముల్లా మాట్లాడుతూ "ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన బ్రిడ్జి పనులను ఈ ప్రభుత్వం పూర్తి చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ బ్రిడ్జి ద్వారా 25 గ్రామాల ప్రజలు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కానీ స్థానిక ఎమ్మెల్యే ఫరూక్ కి దీనిపై లెక్కేదన్న భావన కనిపించడం లేదు," అని విమర్శించారు.ఇప్పటి వరకు పాత బ్రిడ్జి మరమ్మత్తుల పేరిట ?19లక్షలు, అంతకుముందు ?6 లక్షలు ం మొత్తం ?23 లక్షల ప్రజా ధనాన్ని వృథా చేశారని అన్నారు.ఈ పత్రికా సమావేశంలో జిల్లా కార్యదర్శి సుల్తాన్ , అసెంబ్లీ ఉపాధ్యక్షులు మజీద్ ఖాన్ , అసెంబ్లీ నాయకులు ఫాజీల్ దేశాయ్ , అత్తర్ హుస్సేన్ , జమీల్ అహ్మద్ తదితర నేతలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించడానికే ప్రజా దర్బార్

### ఈరోజు ప్రజాదర్బార్ లో అర్జీలను స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే, ఇంచార్జ్ మీనాక్షి నాయుడు



**ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 5**

ఈరోజు ఆదోని పట్టణంలో ఆదోని టిడిపి ఇన్చార్ మీనాక్షి నాయుడు నివాసంలో ప్రజా దర్బార్ లో వచ్చిన అర్జీలను మీనాక్షి నాయుడు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మీనాక్షి నాయుడు మాట్లాడుతూ ప్రజా దర్బార్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఇప్పుడు ప్రజల ఫిర్యాదుల స్వీకరణలో ఎమ్మెల్యేలు,ఇన్చార్జిలను కూడా భాగస్వాములను చేశారు. మొత్తం 50కు పైగా ఫిర్యాదులు అందాయి. ముఖ్యంగా రెవెన్యూ సంబంధిత విషయాలు భూ సమస్యలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆన్లైన్ ఇబ్బందులు, రస్తా సమస్యలను రైతులు వివరించారు. ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారుల దృష్టికి వెంటనే పంపిస్తూ, వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు అన్నగారు

# విద్యార్థుల కలల సాకారానికి నిరంతరం కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి డిసెంబర్ 05 పల్లె వెలుగు ప్రతినిధి:**
విద్యార్థులు కలలు కనాలి, వాటి సాకారానికి నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు.?విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక శాంతి నికేతన్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన 53వ విద్యా, వైజ్ఞానిక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించిన అనంతరం కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యా ర్థులు విద్యార్థి దశ నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఎన్నో నూతన ఆవిష్కరణలు మీ నుండి రావాలని ఆకాంక్షించారు.ఆకాశంలో ఎగిరే పక్షులను చూసే రైట్ సోదరులు విమానాన్ని తయారు చేశారని, ప్రకృతిని, పరిసరాలను గమనించడం ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని విద్యార్థులకు గుర్తుచేశారు. మానవ జీవితంలో సైన్స్ ఎంతో కీలకమని, అది మన జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ కలలను నిజం చేసుకునే దిశగా అడుగులు వేయాలని సూచించారు.ప్రతి సంవత్సరం రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆదేశానుసారం జిల్లాలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్పైర్ మేళాను నిర్వహించుకుంటున్నామని, దీనికి అనుగుణంగా డిసెంబరు 5, 6 తేదీలలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ మరియు ఇన్స్పైర్ మేళాను నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సైన్స్ ఫెయిర్ లో 147 సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టులు , 77 ఇన్స్పైర్ ప్రాజెక్టులు ప్రదర్శించడం జరిగిందని విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్ ను , సైంటిఫిక్ యాటిట్యూడ్ ను పెంపొందించడానికి,భావిశాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోవతపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుటకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులచే 13 సైన్స్ ఫెయిర్ నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన ఎగ్జిబిట్లను సందర్శించుటకు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులను అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ రకాల విద్యా వైజ్ఞానిక స్టాళ్లు పరిశీలించి అభినందించారు.?ఈ కా ర్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఈఓ రాజేందర్, ఎంపిడిఓ తరుణి ప్రసాద్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉన్నతంగా చదివి గొప్ప ప్రయోజకులు కావాలి

### తల్లిదండ్రుల కు, ఉపాధ్యాయులు కు మంచి పేరు తీసుకురావాలి

### 38వ వార్డు టీడీపీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ కు నంద్యాల నియోజకవర్గం లోని నందమూరి నగర్ 38 వార్డ్ లోని పురపాలక ప్రాథమిక ఉన్నత పాఠశాల లో శు క్రవారం పాఠశాల హెడ్ మాస్టర్ నారాయణ రెడ్డి ఆహ్వానం మేరకు 38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది బుగ్గరాముడు కి ఘన స్వాగతం పలికారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి బుగ్గరాముడు మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ నుండి పాఠశాలలో మంచి క్రమశిక్షణ మరియు నైతిక విలువలతో కూడిన చదువు చదువుకొని గొప్ప ప్రయోజకులు కావాలని , మిమ్మల్ని కన్నవారికి, ఉన్న ఊరికి, ఉపాధ్యాయులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేరుకోవడానికి నిరంతర శ్రమ పట్టుదల కృషి అవసరమని తెలిపారు. మారుతున్న టెక్నాలజీ పరంగా ప్రతీ ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరుచుకొని నూతన నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి నిరంతరం ప్రయత్నిస్తూ ఉండాలని చెప్పారు.అంతేకాక పాఠశాల నందు ఒక టేబులు కొనుగోలు కొరకు 5వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అదేవిదంగా స్థానిక మంత్రి ఎన్ఎండి.ఫరూక్ వారి కుమారులు ఫిరోజ్,ఫయాజ్ ఆధ్వర్యంలో పాఠశాలను మరింత అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళతాం అని ఆయన అన్నారు.... ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కు మంచి ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తూనే ఉంది దీనిని ఉపయోగించుకుని ముందుకు వెళ్ళాలని తెలిపారు. టిడిపి యువ నాయకులు తాటికొండ మహేష్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి డ్రగ్స్,మత్తు పదార్థాలు కు దూరంగా చెడు అలవాట్లు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత స్థాయికి చేరుకోవడానికి నిరంతర కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తల్లిదండ్రులు కు విద్యార్థుల చేత పాదాభివందనం చేయించారు.ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు,విద్యా శాఖ ఏడి చౌడేశ్వరి హెడ్ మాస్టర్ నారాయణ రెడ్డి,పీరా సాహెబ్, చైర్మన్ ముబీన,అడ్వకేట్ సుబ్బారెడ్డి, ఎం ఎస్ కేబుల్ రిపోర్టర్ శివ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు,తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు 'స్టాప్ - వాష్ అండ్ గో' కార్యక్రమం

### ప్రజల భద్రతే లక్ష్యంగా విస్తృత తనిఖీలు..



**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రైవేట్ వాహనాలు,ఆర్టీసి ట్రావెలింగ్ బస్సులలో ముఖ్యంగా రాత్రి పూట తిరిగే వాహనాలలో ప్రజల భద్రతను దృషిలో ఉంచుకొని రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు మరియు సరైన భద్రతా చర్యలు,జాగ్రత్తలు పాటించాలని బస్సులలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. రోడ్డుప్రమాదాల నివారణకు నంద్యాల పోలీసులు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు నంద్యాల జిల్లా రాత్రిపూట తిరిగే వాహనాలను ఆపి "స్టాప్ - వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జిల్లాలోని కడప నుండి నంద్యాల హైవే,కర్నూలు నుండి విజయవాడ వెళ్ళే వాహనాలు,నంద్యాల నుండి కర్నూలు ఎన్ హెచ్ 44 హైవే,కర్నూలు నుండి బెంగుళూరు వైపు వెళ్ళే వాహనాలు మరియు జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాలలో ఈ "స్టాప్ - వాష్ అండ్ గో"కార్యాక్రమం నిర్వహించడం జరిగింది.అంతేకాక వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు, డ్రైవర్ల లైసెన్సుల వంటి భద్రతా ప్రమాణాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలిస్తున్నారు. వాహనాలు నడిపే సమయంలో ప్రమాదాలు జరగకుండా జాగ్రతలు తీసుకోవాలని డ్రైవర్లకు గుర్తు చేస్తున్నారు. వాహనాలను అతి వేగంతో నడపకుండా, రాంగ్ రూట్ లో వెళ్ళకుండా, పరిమితికి మించి ప్రయాణీకులకు ఎక్కించుకునే డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని నంద్యాల జిల్లా పోలీసులు తెలియజేశారు.

# పోలీసు సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)" ఏర్పాటు

### జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్



**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్**

నంద్యాల జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమానికి మరియు వృత్తి పరమైన సమస్యల పరిష్కారం కొరకు "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)" ను నేడు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన పోలీసు సిబ్బంది నుండి ఎస్పీ స్వయంగా వినతులను స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా విచారించి వాటిపై తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని సిబ్బందికి భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ,పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకోని పరిష్కరిస్తున్నామన్నారు. పోలీసు విధులలో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియజేశారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో శిక్షణ చాలా కీలకం

## జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి డిసెంబర్ 05 పల్లె వెలుగు ప్రతినిధి:** గ్రామ పంచాయతీల మొదటి విడత ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులు కేటాయించిన సిబ్బంది డిసెంబర్ తేదీ నేటి నుండి జరగనున్న శిక్షణా కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ సూచించారు. శిక్షణా తరగతులకు హాజరు విషయంలో ఎటువంటి మినహాయింపు ఉండదని, గైర్హాజరైన పక్షంలో ఎన్నికల నిబంధనలు మరియు నియమావళి ప్రకారం తగు చర్యలు తీసుకోబడనని ఆయన స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో శిక్షణ చాలా కీలకమని ఆయన సూచించారు.

# అమరావతి నగర్ హైస్కూల్ లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ



**ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 5**

ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని అమరావతి నగర్ వార్డులో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన మెగా పేరెంట్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ తల్లిదండ్రులమైన మనమందరము పిల్లలను బడికి పంపితే బాధ్యత తీరిపోదని, అప్పుడప్పుడు పాఠశాలకు వచ్చి మన పిల్లల గురించి విచారించుకుంటూ మన పిల్లల గురించి ఉపాధ్యాయులు చెప్పే తప్పుప్పొలను మంచిగా స్వీకరించి మన పిల్లలకు అర్థం అయ్యేలా చెప్పాలని సూచించారు. లేకపోతే నేటి సమాజములో సెల్ ఫోన్ వాడకం వల్ల పిల్లలు చెడు మార్గంలో ప్రయాణం చేస్తూ చెడు వ్యసనాలకు బానిసలు అవుతూ చిన్న వయసులోనే జీవితాలు అస్తావ్యస్తం చేసుకుని భవిష్యత్తును కోల్పోతున్నారని అటువంటి పరిస్థితులు మన వార్డులోని పిల్లలకు రాకుండా ఉండాలని కోరుకుంటున్నానని, మన కుటుంబాలు బాగుండాలంటే పిల్లల పైన వారి అలవాట్లు పైన, వారి స్నేహితులపైన నిఘా పెట్టి గమనించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు శివజ్యోతి, విజయబాస్కర్, ప్రసన్న, మహబూబ్ సుబాని, నాగార్జున, నరశింహులు, శివకుమార్, రమేష్ నాయక్, విజయమోహన్ తో పాటు బిజెపి నాయకులు మధుసూదన శర్మ, టిడిపి నాయకులు మహమ్మద్ భాషా, నూర్జహాన్, పరుశు రాం మొదలైన వారు పాల్గొన్నారు.

# కల్లుబావి బిసి కాలనీ రెడ్ మార్క్ తొలగించాలి

## సబ్ కలెక్టర్, తాసిల్దార్ కార్యాలయాల ముందు ధర్నా చేపట్టిన కల్లుబావి బీసీ కాలనీవాసులు




**ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 5**

ఈరోజు ఆదోని పట్టణం కల్లబావి ప్రాంతంలో బీసీ కాలనీవాసుల సర్వే నంబర్ 307ఏ లో 3-65 ఎకరలలో 90 మంది నివాసం ఉంటున్నారు. 2019 సంవత్సరంలో రెవెన్యూ అధికారులు ఈ సర్వే నంబర్ కు రెడ్ మార్కు వేయడం జరిగింది. రెడ్ మార్కు ఉండడంవల్ల ఇంటి స్థలాలు వారసత్వం వారికి ట్రాన్స్ఫర్ కావడం గాని ఇల్లు ఇళ్ల స్థలాలు అమ్మడం గాని కొనడం గాని జరగడంలేదని అలాగే బ్యాంకు లోన్ కూడా ఇవ్వడం లేదని బీసీ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కావున తక్షణమే తాసిల్దార్ సబ్ కలెక్టర్ వెంటనే రెడ్ మార్కును తొలగించే విధంగా పై అధికారులకు నివేదిక పంపి రెడ్ మార్క్ ను తీసివేయాలని బీసీ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేసి ధర్నా చేయడం జరిగింది. అధికారులు కలెక్టర్ పంపించి వెంటనే తొలగి చడానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే ప్రజా సంఘాల నాయకులు బి రామాంజనేయులు, డి లక్ష్మన్న పిఎస్ గోపాల్ తిప్పన్నా వెంకటేష్, బీసీ కాలనీవాసులు, కే రాముడు. మస్తాన్వలి కే చంద్ర బీరప్ప. హనుమంతు. వీరేష్. జి ఈరన్న. చిన్నస్వామి. రామాంజిని పాల్గొన్నారు.

# బడి వైపు ఒక అడుగు
# తల్లిదండ్రులతో ముచ్చట్లు

## మీ పిల్లల భవిష్యత్తు కోసం మీ సహకారం అవసరం పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న



**నందవరం పల్లె వెలుగు డిసెంబర్ 5**

నందవరం మండలంలో కనక వీడు ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి ప్రభుత్వ పాఠశాల్లో మౌళిక వసతులు కొరత లేదని ఎన్నికల ముందు ఇచ్చిన తల్లికి వందనం హామీని నెరవేర్చి విద్యార్థుల తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా కల్పించారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను పనికి తీసుకువెళ్లకుండా బడికి పంపించి వారి భవిష్యత్తు బాగుపడేలా చూసుకోవాలన వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ స్కూల్ హెచ్ఎం శ్రీనివాసులు, ఎంపీ యూపీ స్కూల్ హెచ్ఎం ఎమ్ షరీఫ్ భాష, ఉపాధ్యాయులు, గ్రామ టిడిపి నాయకులు డీలర్లు నరసింహులు, మునిస్వామి, దుబ్బన్న, మాన్ దొడ్డి ఈరన్న, మోజెస్, అశోక్, కె ఈరన్న, దేవదాస్, ఎజ్కేల్, లాజర్, శివ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న

## మండల కన్వీనర్ కాశింవాలి
## ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు



**నందవరం పల్లె వెలుగు డిసెంబర్ 5**

నందవరం మండలంలోని మాచాపురం గ్రామం నందు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన స్కూల్ హెచ్ఎం మరియు టీడీపీ కన్వీనర్ కాసింవలి వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి సహకారంతో ప్రభుత్వ పాఠశాల్లో మౌళిక వసతులు కొరత లేదని ఎన్నికల ముందు ఇచ్చిన తల్లికి వందనం హామీని నెరవేర్చి విద్యార్థుల తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా కల్పించారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను పనికి తీసుకువెళ్లకుండా బడికి పంపించి వారి భవిష్యత్తు బాగుపడేలా చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పడేసాబ్ పాఠశాల చైర్మన్ మునిస్వామి మరియు గ్రామ టిడిపి నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల ఏమ్బిఎ విద్యార్థి ప్రతిభ




**నంద్యాల . డిసెంబర్ 05. (పల్లె వెలుగు ):** శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్)లోని ఏమ్బిఎ మొదటి సంవత్సరం చదువుతున్న షేక్ నూర్ మొహమ్మద్, డిజిటల్ రంగంలో పెరుగుతున్న అవకాశాలను దృష్టిలో ఉంచుకుని "డిజిటల్ మార్కెటింగ్" అనే పుస్తకాన్ని రచించారు. ఈ పుస్తకంలో డిజిటల్ మార్కెటింగ్‌కి సంబంధించిన మూలభూత కాన్సెప్ట్‌లు, సోషల్ మీడియా మార్కెటింగ్, కంటెంట్ స్ట్రాటజీ, ఆన్‌లైన్ బ్రాండింగ్, డిజిటల్ అనలిటిక్స్ వంటి అంశాలను సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ పుస్తకాన్ని ప్రొఫౌండ్ రైటర్స్, ఢిల్లీ వారు ప్రచురించారు. ఇది అమెజాన్, ఫ్లిప్ కార్ట్ మొదలైన అన్ని ఇ-కామర్స్ వెబ్ సైట్లలో కూడా లభిస్తుంది. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రమణ్యం మాట్లాడుతూ ఈ రోజుల్లో ప్రపంచం పూర్తిగా డిజిటల్ దిశగా పయనిస్తున్న నేపథ్యంలో, షేక్ నూర్ మొహమ్మద్ రాసిన "డిజిటల్ మార్కెటింగ్" అనే పుస్తకం విద్యార్థులకు డిజిటల్ మార్కెటింగ్ భావనల గురించి స్పష్టమైన చిత్రాన్ని ఇస్తుంది అని పేర్కొన్నారు. విద్యార్థి ప్రతిభను ప్రశంసించారు, ఇలాంటి అకడమిక్ మరియు నైపుణ్య ఆధారిత ప్రాజెక్టులకు సంస్థ ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. ఈ దృక్పథంలో విద్యార్థులను ప్రోత్సహించినందుకు విభాగాధిపతిని మరియు డిపార్ట్మెంట్ యొక్క ఇతర అధ్యాపక సభ్యులను అభినందించారు.

# క్రమశిక్షణ తో కలగిన విద్య ను అలవర్చుకోవాలి

## ఘనంగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం
## ఎంపిడిఓ వై ,పుల్లయ్య
## బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్



**నందవరం పల్లె వెలుగు డిసెంబర్ 5**

నందవరం మండలం పరిధిలోని ముగతి గ్రామం లో ఉన్న ఎపి మోడల్ స్కూల్ నందు ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరాయలు అధ్యక్షతన మెగా పేరెంట్స్ మీటింగ్-మెగా 3.0 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపిడిఓ పుల్లయ్య, ఎంఈఓ 2 రంగనాధ్, టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, ఎపి మోడల్ స్కూల్ చైర్మన్ రవి గౌడ్ లు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ వేర్ లో పాల్గొని శ్రద్ధగా విన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల 2013 లో ఏర్పాటు చేయడం జరిగింది అప్పటి నుండి అత్యుత్తమ విద్యను విద్యార్థులకు అందిస్తూ పాఠశాల ముందుకు సాగుతుందని విద్యార్థులు క్రమశిక్షణతో కలగిన విద్య అలవర్చుకోవాలని అపుడే విద్యార్థులు బాగుపడుతారన్నారు. బాల్య వివాహాలు జరిగే ప్రాంతాలలో నందవరం మండలం కూడ ఉంది కాబట్టి బాల్య వివాహాలు అరికట్టాడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కల్లలు కనండివాటిని నిజం చేసుకోండి అన్నారు. పాఠశాల అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేస్తుందని పాఠశాలలో దాదాపు 670 మంది విద్యార్థులు చదువుతున్నారని పాఠశాల దగ్గర నుండి ఎన్ హెచ్ 167 రోడ్డు వరకు గ్రావెల్ రోడ్డు వేయాలి కోరాగా త్వరలో వేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. పదవ తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక మొదలు పెట్టామని పదవ తరగతి వంద శాతం తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాల పై అవగాహన సదస్సు



**నంద్యాల, డిసెంబర్ 05, (పల్లె వెలుగు ):** శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వద్దుగండ్ల గ్రామం నందు ఐదవ రోజు స్పెషల్ క్యాంప్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాదక ద్రావ్యల దుర్వినియోగం, లింగ సమానత్వం మరియు రోడ్డు భద్రత పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగంను నివారించడం, లింగం ఆధారంగా ఆర్థిక, సామాజిక లేదా నిర్ణయాత్మక ప్రక్రియలలో వివక్ష చూపకుండా అందరికీ సమాన అవకాశాలు ఉండాలని మరియు రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంగించకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. గ్రామస్తులతో కలిసి ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖధికారి సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి , గ్రామ నీటి సంఘం అధ్యక్షుడు మోహన్, వార్డ్ మెంబర్ మోరాజి దేశాయ్, గ్రామ పెద్దలు యల్ల కృష్ణుడు, శేఖర్, రాముడు, మూగ సుబ్బయ్య, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నాగరాజు, శ్రీహరి మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోండి

### సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ మరమత్తుల పనులను పరిశీలించిన సిపిఎం బృందం.

### 1కోటి15 లక్షల రూపాయలతో చేపట్టిన మరమ్మత్తు పనులు నీటి పాలు కాకుండా చూసుకోవాలి



**ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 5**

మంచినీటి ఎద్దడి తలెత్తకుండా మునిసిపల్ అధికారులు జాగ్రత్తలు తీసుకుంటూ, ఒక కోటి 15 లక్షల రూపాయలతో జరుగుతున్న మరమ్మత్తుల పనులు నీళ్ల పాలు వృథా కాకుండా చూసుకోవాలి.ఆదోని పట్టణంలో ప్రజల జీవనాడి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ తాత్కాలిక మరమ్మత్తుల కొరకు సుమారు ఒక కోటి 15 లక్షల రూపాయలతో మరమత్తుల పనులు చేపడుతున్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులను సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం సీనియర్ నాయకులు ఈరన్న, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న, మండల కార్యదర్శి లింగన్న, పట్టణ కమిటీ సభ్యులు వెంకటేశులు, నాగరాజు, కృష్ణమూర్తి, వెంకటేష్, నాగరాజు తదితరులు పరిశీలించడం జరిగింది. అనంతరం అక్కడే ఉన్న మున్సిపల్ డి.ఈ లు చలపతి, రాజశేఖర్ రెడ్డి లను అడిగి వివరాలు తెలుసుకోవడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఈరన్న, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, మాట్లాడుతూ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ తాత్కాలిక మరమ్మతుల కొరకు మున్సిపల్ అధికారులు ప్రజల సొమ్ము కోట్లాది రూపాయలతో పనులు చేస్తున్నప్పటికీ ప్రజల సొమ్ము వృదా (నీళ్ల పాలు) అవుతున్నాయని వారు తెలిపారు. పట్టణ ప్రజానికానికి నీటి ఎద్దడి ముంచుకొస్తున్న తరుణంలో ఒకపక్క నీటి పంపింగ్, మరోపక్క కోట్లాది రూపాయలతో మరమ్మతుల పనులు జరుగుతున్నాయని వారు తెలియజేశారు. గతంలో అధికారుల యొక్క పర్యవేక్షణ లేకపోవడంతో లక్షలాది రూపాయలు వెచ్చించి మరమత్తుల పనులు చేపట్టిన ఉపయోగం లేకుండా ప్రజల నుండి ముక్కు పిండి వసూలు చేసిన సొమ్మంతా వృధాగా పోయాయని వారు గుర్తు చేశారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా తాత్కాలికంగా చేపడుతున్న పనులను నిత్యం పర్యవేక్షణ చేయాలని వారు తెలిపారు. ఈ విధంగా నిత్యం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ మరమ్మతుల కొరకు ప్రజాధనాన్ని వృధా చేయకుండా శాశ్వత సమస్య పరిష్కారం కొరకు తగు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పట్టణ జనాభా కనుగుణంగా మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని వారు తెలిపారు.

# రోడ్డు భద్రతా నియమాల పై అవగాహన సదస్సు




**నంద్యాల , డిసెంబర్ 05. (పల్లె వెలుగు ):**

శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వడ్డుగండ్ల గ్రామం నందు ఐదవ రోజు స్పెషల్ క్యాంప్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాదక ద్రావ్యల దుర్వినియోగం, లింగ సమానత్వం మరియు రోడ్డు భద్రత పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగంను నివారించడం, లింగం ఆధారంగా ఆర్థిక, సామాజిక లేదా నిర్ణయాత్మక ప్రక్రియలలో వివక్ష చూపకుండా అందరికీ సమాన అవకాశాలు ఉండాలని మరియు రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంగించకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు.గ్రామస్తులతో కలిసి ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖధికారి సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి , గ్రామ నీటి సంఘం అధ్యక్షుడు మోహన్, వార్డ్ మెంబర్ మోరాజి దేశాయ్, గ్రామ పెద్దలు యల్ల కృష్ణుడు, శేఖర్, రాముడు, మూగ సుబ్బయ్య, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నాగరాజు, శ్రీహరి మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల సహకారంతోనే విద్యార్థుల బంగారు భవిష్యత్తు

### - మంత్రి ఎన్.ఎండి. ఫరూక్

### చాపిరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్‌టీచర్స్ మీటింగ్ (పేటీఎం) కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఫరూక్

**పల్లె వెలుగు నంద్యాల రూరల్**



పిల్లల బంగారు భవిష్యత్తు కోసం, పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు–తల్లిదండ్రులు సమన్వయంతో కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎండి. ఫరూక్ పిలుపునిచ్చారు.

ఈ రోజు నంద్యాల మండలం, చాపిరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "మెగా పేరెంట్స్–టీచర్స్ మీటింగ్ (పేటీఎం) %–% బడి వైపు ఒక అడుగు" కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ "ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని . విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే, పాఠశాల మరియు ఇంటి వద్ద పర్యవేక్షణ అత్యవసరం అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువు, క్రమశిక్షణపై రోజువారీ శ్రద్ధ చూపాలని. ఉపాధ్యాయులు బోధనలో మరింత నాణ్యతను పెంచలన్నారు . ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు ఉత్సవ వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో పాల్గొనడం ఎంతో సంతోషకరం," అని అన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పాఠశాల వైపు ఒక అడుగు వేయాలన్నారు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమన్వయం విద్యార్థుల విజయానికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అనే రెండు బలమైన స్తంభాలపైనే విద్యార్థి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని. ఈ పేరెంట్స్–టీచర్స్ మీటింగ్ విద్యార్థుల పురోగతిని సమీక్షించేందుకు, సమస్యలను చర్చించేందుకు ఒక పవిత్ర వేదిక కావాలన్నారు . ప్రతి విద్యార్థిలోనూ అపారమైన సృజనాత్మకత, ప్రతిభ దాగి ఉంటాయిని. వాటిని వెలికి తీసే బాధ్యత ఉపాధ్యాయులదని . అదే సమయంలో, తల్లిదండ్రులు తమ పిల్లలు పాఠశాల తర్వాత ఇంట్లో ఎంత సమయం చదువుకు కేటాయిస్తున్నారు, వారి ప్రవర్తన ఎలా ఉందనే దానిపై నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని. తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రపంచ స్థాయి వసతులు కల్పిస్తున్నాముని. ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని, మన విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో ధీటుగా పోటీపడేలా తీర్చిదిద్దాలన్నారు. పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదని . ఇందుకోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని. తల్లిదండ్రులు ఈ పథకాలపై పూర్తి అవగాహన పెంచుకొని, తమ పిల్లలకు మెరుగైన విద్యను అందించేలా కృషి చేయాలన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ కమిటీ, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు చురుకైన పాత్ర పోషించాలని. ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందితేనే, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సమాన అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఈ సందర్భంగా వివిధ క్రీడల్లో ప్రతిభ చూపించిన విద్యార్థినీ విద్యార్థులకు మెడల్స్ ను అందజేశారు . అనంతరం పాఠశాల యాజమాన్యం మంత్రి ఫరూక్ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది. సమావేశం ముగిసిన అనంతరం మంత్రి ఫరూక్ పాఠశాల ఆవరణలోనే విద్యార్థులతో కలిసి కూర్చుని, ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం (మిడ్–డే మీల్స్) రుచిని, నాణ్యతను పరిశీలిస్తూ వారితో కలసి భోజనం చేశారు. మంత్రి ఫరూక్ భోజనం చేస్తూ, విద్యార్థులతో వారి చదువు, క్రీడలు, పాఠశాల సమస్యలు, భవిష్యత్తు లక్ష్యాల గురించి ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేయడం ద్వారా, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు, ఆహార నాణ్యత మరియు పరిశుభ్రత ప్రమాణాలను మంత్రివర్యులు స్వయంగా పర్యవేక్షించారు. విద్యార్థుల సంక్షేమం, వారికి నాణ్యమైన విద్య అందించడంతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉర్దూ డిఐ అస్మద్దీన్ , ఎంపీడీవో సుగుణ శ్రీ , నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి , నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్ , భూపాల్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి , బాల ముని మరియు ఎస్ఎంసి చైర్మన్, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాధికారులు, ఉపాధ్యాయులు, మరియు భారీ సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గాయత్రీ ఎస్టేట్ కూడలి కుదింపు వేగవంతం

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

### ట్రాఫిక్ ఇబ్బందులను తొలగింపునకు ప్రత్యేక దృష్టి





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నగరంలోని గాయత్రీ ఎస్టేట్ కూడలి కుదింపు పనులు వేగవంతం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం ఆయన కుదింపు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరిగిపోతోందని, వీలైనంత వేగంగా ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే రహదారుల విస్తరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయని పేర్కొన్నారు. గాయత్రీ ఎస్టేట్ కూడలి వద్ద కూడలి వెడల్పు ఉండటం కారణంగా వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కూడలిని కుదింపు చేస్తున్నామని పేర్కొన్నారు. రాజ్ విహార్ వైపు 15 అడుగులు, సి.క్యాంపు వెళ్ళే వైపు 9 అడుగులు తొలగిస్తున్నామని, రూ.28 లక్షలతో చేపడుతున్న ఈ పనులు మూడు వారాల్లో పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ పవన్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మంగలేటి కాలువను సందర్శించిన ఆర్డీవో



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 5:** ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి నాగజ్యోతి శుక్రవారం మండల పరిధిలో ఉన్న చిన్నదేవలాపురం గ్రామానికి సమీపంలో ఉన్న మంగళేటి కాలువను సందర్శించారు. అక్టోబర్ నెల 27వ తేదీన మంతా తుఫాను ప్రభంజనం కారణంగా మంగళేటి కాలువ ద్వారా నీరు తుమ్మలచెరువు చేరుకొని అక్కడి నుండి నారాయణపురం చిన్నదేవలాపురం గ్రామాలను వరద నీరు ముంచేత్తివేసింది. ఈ కారణంగా రెండు గ్రామాల ప్రజలు నాలుగు రోజులపాటు వరద తాకిడి గురై పడిన ఇబ్బందులు బాధలు వర్ణనాతీతం. ఈ నేపథ్యంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ తోపాటు ఆర్డీవో నాగజ్యోతి కూడా నీటి ముంపునకు గురైన రెండు గ్రామాలను సందర్శించారు. మంగలేటి కాలువను కొంతమంది ఆక్రమించుకొని వరిని సాగు చేస్తూ ఉండటం వల్ల కాలువ సామర్థ్యం కూచించుకొని పోయిందని దీనివల్ల మంతా తుఫాను కారణంగా రెండు గ్రామాలు నీటి మూలంగా గురై ఎంతో ఇబ్బందులు పడ్డామని గ్రామస్తులు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ తో మొరపెట్టుకున్నారు. ఆక్రమణకు గురి అయిన మంగళేటి కాలువను పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అప్పట్లో జాయింట్ కలెక్టర్ కు సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డిఓ నాగజ్యోతి, బండి ఆత్మకూరు మండల తాసిల్దార్ పద్మావతమ్మ మైన ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ అర్జున్ సింగ్, తదితరులు మంగళేటి కాలువను సందర్శించి పరిశీలించారు. కాల్వ పరిసర ప్రాంతాల్లో ఆక్రమణదారులు వరి సాగు చేస్తున్న విషయాన్ని ఆర్డీవో గుర్తించారు. దీనివల్ల ఆక్రమునకు గురైన కాలువ ను సర్వే చేయాలంటే ఇబ్బందిగా ఉంటుందన్న విషయాన్ని ఆర్డీవో గుర్తించారు. వరి కోతలు పూర్తి అయిన వెంటనే సర్వేయరు సంబంధిత రెవెన్యూ సిబ్బంది కలిసి ఆక్రమణల విషయంలో సర్వే నిర్వహించాలని ఆర్డిఓ ఆదేశించారు. ఈ సందర్భంగా చిన్నదేవలాపురం నారాయణపురం గ్రామాలకు చెందిన రైతులు కొరకంచి శంకర్, లింగారెడ్డి, లింగంపల్లి వెంకటేశ్వర్లు,కంపపల్ల వెంకటసుబ్బయ్య, ఎర్ర లింగారెడ్డి ఆర్డిఓ నాగజ్యోతిని కలిశారు. మంగళేటి కాలువ కబ్జాకు గురి కావడం వల్ల రెండు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడిన విషయాన్ని ఆర్డీవో దృష్టికి తెచ్చారు. ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ అభ్యర్థించారు.వరికోతల పూర్తయిన వెంటనే ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్డిఓ రైతులకు హామీ ఇచ్చారు.

# పరహితమే పరమధర్మము

## -డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తి.తి.దే.



కర్నూలు. డిసెంబర్ 05. (పల్లె వెలుగు ):పరహితము పరమ ధర్మమని, అది హైందవ జీవన సారమని, అటువంటి హైందవధర్మాన్ని అందరూ తెలుసుకొని ఆచరించినప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందని తిరుమల తిరుపతి దేవస్థానంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు తిరుమల తిరుపతి దేవస్థానంలో హిందూ ధర్మ విచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం మహిళలందరితో వేదపండితులు సురేశ్ శర్మ కుంకుమార్చనతో పాటు ముక్కోటి దేవతా స్వరూపమైన గోమాతకు పూజలు చేయించి, ఊరేగించారు. ఆలయ కమిటీ మరియు గ్రామ పెద్దలు ఊరందరికీ షడ్రుచోపేతమైన మహా ప్రసాదాన్ని అందించారు. మూడు రోజులు పాటు స్థానిక భజన మండలి చేసిన భజనలు, గరుడాద్రి వనజ కుమారి శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై చేసిన ధార్మిక ప్రవచనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ సర్వేశ్వర రెడ్డి, గ్రామ సర్పంచ్ టి.ఉషారాణి, చిన్న పుల్లారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ తులసిరెడ్డి, నాగిరెడ్డి, బి. ఎల్లారెడ్డి, టి.వెంకట రమణారెడ్డి, టి. వెంకటరెడ్డి, బి. రమణారెడ్డి, నీలకంఠేశ్వరప్ప, రాంభూపాల్ రెడ్డి, చిన్న ఎల్లారెడ్డి, కట్టా నాగిరెడ్డి, బి. రవీంద్రారెడ్డి, కె.మల్లికార్జున్ రెడ్డి, విశ్రాంత జిల్లా వైద్యాధికారి డాక్టర్ పూజారి మోక్షేశ్వరుడు, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ.శివశంకర్ రెడ్డి, టి.అబ్దుల్ కరీంతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రైతు పండించిన పంటలకు గిట్టు బాటు ధరలు కల్పించాలి

## ఈనెల 10వ తేదీ సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగు ధర్నాను జయప్రదం చేద్దాం

## సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్)




ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 5

చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు శాపంగా మారిందని రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులను మోసం చేస్తూ పేరుకు మాత్రం రైతన్న మీకోసం అంటూ రైతులను మభ్యపెట్టె కార్యక్రమాలు నిర్వహిస్తుందని దానివల్ల ప్రభుత్వ ఆదాయం దుర్వినియోగం అవుతుందని రైతులకు మంచి జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఈరోజు స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం నందు రైతు సంఘం మండల అధ్యక్షులు తాయన్న అధ్యక్షతన పార్టీ ప్రజాసంఘాల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్, సిపిఐ మండల కార్యదర్శి గోపాల్ పాల్గొని మాట్లాడుతూ సీసీఐ నిబంధనల కారణంగా రైతులు తమ పంటను దళారులకు అమ్ముకోవాల్సిన వస్తుందని తక్షణమే ఈ నిబంధనలను సవరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.కిసాన్ యాప్ సీఎం యాపుల నమోదుకు రైతులు గందరగోళానికి గురవుతున్నారని, ఈ క్రాప్ నమోదు దృష్టిలో పెట్టుకొని పత్తి కొనుగోలు జరపాలని, ఈ యాప్ ల పేరుతో ఇబ్బంది పెట్ట వద్దని అధికారులకు సూచించారు. పెరిగిన వ్యవసాయ ఖర్చుల నిమిత్తం పత్తికి 12 వేల రూపాయలు గిట్టుబాటు ధర ఇవ్వాలని కోరారు. రవాణా ఖర్చు ప్రభుత్వమే పరాయించాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇన్ ఫుడ్ సబ్సిడీ పంటల బీమా ఇవ్వాలని, ఎరువులు విత్తనాలు పురుగులు మందులు యాంత్రికరణ పరికరాలపై జిఎస్టి ను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు .ఇతర దేశాల నుంచి పత్తి దిగుమతి పై 11 శాతం సుంకం మినహాయింపు ఎత్తివేయాలి అన్నారు.దేశానికి అన్నం పెట్టే రైతులకు 50 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు పదివేల రూపాయలు పింఛన్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రైతుల తీసుకున్న బ్యాంకు రుణాలను తక్షణమే మాఫీ చేయాలని కోరారు.రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల10వ తేదీన జరుగు నిరసన కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పరశురాముడు సిద్దయ్య నరసింహులు వీరేష్ చార్లెస్ భీమయ్య ఆల్లయ్య తదితరులు పాల్గొన్నారు.ఖ

# విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం






## ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రుల మధ్య సుస్థిర సమన్వయానికి మెగా పీటీఎం-3.0

## -విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రుల మధ్య సుస్థిర సమన్వయం కోసం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ %-%3.0 ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు...

శుక్రవారం కల్లూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0 కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులను కలెక్టర్ తిలకించి, అభినందించారు.సేంద్రీయ వ్యవసాయం, రిచ్ విటమిన్ గార్డెన్, పునరుత్పాదక ఇంధన పార్క్, వాక్యూమ్ క్లీనర్ తదితర సైన్స్ ఎగ్జిబిషన్ ప్రాజెక్ట్ లను పరిశీలించి, విద్యార్థులు వివరిస్తున్న తీరును కలెక్టర్ అభినందించారు.. నిత్య జీవితంలో ఈ ప్రాజెక్టులను ఎలా ఉపయోగించాలి అని తెలుసుకోవాలని విద్యార్థు లకు సూచించారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు, బాల్య వివా హాల నివారణ పై వేసిన విద్యా ర్థులు ప్రదర్శించిన నాటికలను వీక్షించారు. అనంతరం సమా వేశంలో మాట్లాడుతూ విద్యా ర్థులకు ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ పట్ల స్ఫూర్తి కలిగించేలా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులందరూ ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని,లక్ష్య సాధన వైపు కృషి చేయాలని సూచించారు. నేను కూడా చదువు మీదే దృష్టి పెట్టి రోజుకు 14 గంటలు చదివి మెడిసిన్ (%వీదీదీ%) సీటు సాధించాను. తర్వాత గ్రూప్%-%1 పరీక్షల్లో విజయంతో ఈరోజు జిల్లా కలెక్టర్‌గా మీ ముందున్నాను. నాకు ఈ స్థాయి రావడానికి నా తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకత, కష్టపడి చదివిన శ్రమ కారణం అని ఆమె విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. విద్యార్థులు ఎన్ని ఇబ్బందులు వచ్చినా చదువును విడిచిపెట్టకూడదని, ఏ సబ్జెక్టు పట్ల భయం ఉంటే అదే సబ్జెక్టులో ఎక్కువగా సాధన చేసి ఆ విషయంపై పట్టు సాధించాలని సూచించారు. భయపడే సబ్జెక్టును బలహీనతగా కాకుండా అవకాశం గా తీసుకుని, ఆ సబ్జెక్టులో మాస్టర్ గా కావడానికి సంకల్పించండి అని ఆమె విద్యార్థులను ప్రోత్సహించారు. పిల్లలు ఎప్పుడూ ఆనందంగా, సానుకూల ఆలోచనలతో ఉండాలని, ఇతరులకు సహాయం చేసే మనస్తత్వం పెంచుకోవాలని, తల్లిదండ్రులు పిల్లలతో సాన్నిహితంగా ఉండి, వారి విద్యాభ్యాసాన్ని నిరంతరం ప్రోత్సహించాలని ఆమె సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విధంగా చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో పదవ తరగతి ఫలితాలు మెరుగుపరచడం లక్ష్యంగా రేపటి నుంచే 100 డేస్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామన్నారు.. ప్రతి రోజు ఒక సబ్జెక్టుకు సంబంధించిన బోధన అనంతరం విద్యార్థులకు 20 మార్కుల పరీక్షలు నిర్వహించి సాయంత్రం 5.00 గంటలలోపు స్కాన్ చేసి జిల్లా కేంద్రానికి అప్‌లోడ్ చేసే విధంగా చర్యలు చేపట్టినట్టు వివరించారు. ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ఈ కార్యక్రమాన్ని శ్రద్ధగా అమలు చేసి ప్రతి విద్యార్థి హాజరును నిర్ధారించాలని, విద్యార్థులు తమ చదువును రోజువారీ ప్రణాళికతో కొనసాగించాలని ఆమె సూచించారు. 100 రోజుల ప్రణాళికను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాన్ని సాధించాలని, ఇది మీ భవిష్యత్తులో ఒక పెద్ద మలుపు అవుతుందని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జిల్లాలో విద్యా వ్యవస్థను మరింత అభివృద్ధి పరచడం, విద్యార్థులు శాస్త్రీయంగా ఆలోచించే విధానాన్ని పెంచడం, బోధన–అభ్యసనంలో నాణ్యత తీసుకురావడం కోసం గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులు, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పక్కనే భోజనం చేస్తున్న విద్యార్థిని యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకోవాలని సూచించారు.అంతకుముందు జిల్లా విద్యా శాఖాధికారి, మండల విద్యా శాఖాధికారి, పాఠశాల హెడ్మాస్టర్ విద్యాభివృద్ధి, వంద రోజుల యాక్షన్ ప్లాన్ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శా ఖాధికారి శామ్యూల్ పాల్,స్టేట్ ఎడ్యుకేషన్ , ఇౖ న్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ నాగమణి, మండల విద్యా శా ఖాధికారి వనజ, తహశీల్దార్ ఆంజనేయులు, పాఠశాల చైర్మన్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

# గడివేముల మోడల్ స్కూల్ లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం


## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి




గడివేముల పల్లె వెలుగు దినపత్రిక

నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల ఏపీ మోడల్ స్కూల్ నందు తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ మేడం శైలజ అధ్యక్షతన మెగా పేరెంట్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులమైన మనమందరము పిల్లలను బడికి పంపితే బాధ్యత తీరిపోదని, అప్పుడప్పుడు పాఠశాలకు వచ్చి మన పిల్లల గురించి విచారించుకుంటూ మన పిల్లల గురించి ఉపాధ్యాయులు చెప్పే తప్పుప్పొలను మంచిగా స్వీకరించి మన పిల్లలకు అర్థం అయ్యేలా చెప్పాలని సూచించారు.లేకపోతే నేటి సమాజములో సెల్ ఫోన్ వాడకం వల్ల పిల్లలు చెడు మార్గంలో ప్రయాణం చేస్తూ చెడు వ్యసనాలకు బానిసలు అవుతూ చిన్న వయసులోనే జీవితాలు అస్తావ్యస్తం చేసుకుని భవిష్యత్తును కోల్పోతున్నారని అటువంటి పరిస్థితులు మన పిల్లలకు రాకుండా ఉండాలని కోరుకుంటున్నానని,మన కుటుంబాలు బాగుండాలంటే పిల్లల పైన వారి అలవాట్లు పైన, వారి స్నేహితులపైన నిఘా పెట్టి గమనించాలని తల్లిదండ్రులకు సూచించారు. మన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు ప్రత్యేకంగా ప్రతి పిల్లవాడు మంచి విద్యాబుద్ధులతో బాగా చదువులో రాణించాలని విద్యాశాఖ మంత్రివర్యులు ప్రభుత్వ పాఠశాలలకు ఎన్నో మంచి సౌకర్యాలు మధ్యాహ్న భోజనము పిల్లలకు సంబంధించిన డ్రస్సులు, బ్యాగులు,పుస్తకాలు,ఇటువంటివి ఏర్పాటు చేసినాడు అదేవిధంగా తల్లికి వందనము గత ప్రభుత్వం మాదిరి ఒకరికే డబ్బులు వచ్చే విధంగా ఉండింది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంకు వచ్చిన తర్వాత ఇంట్లో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటే ప్రతి ఒక్కరికి 13000 వేల రూపాయల చొప్పున వేసిన ఘనత కేవలం మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వానికి దక్కుతుందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.మండల అధికారులు ఎస్ఐ నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు ఈ వయసులో వారు ఏ క్రమంలో బడికి వెళ్తున్నారు తల్లిదండ్రులకు చదువు రాకపోయినా వారి పైన ఒక నిఘా వేసి రక్షించుకుంటే వారిని చెడు మార్గంలో కాకుండా మంచి మార్గంలో వెళ్లే విధంగా చూసుకుని బాధ్యత మన తల్లిదండ్రుల పైన ఎంతైనా ఉందని ఆయన చెప్పారు. పిల్లవాడు సాయంత్రం 6 గంటలయితేనే బయటకు వెళ్తున్నాడు అంటే ఎందుకు వెళ్తున్నాడు ఎక్కడికి వెళ్తున్నాడు అనే ఆ విద్యార్థుల పైన మనం కచ్చితంగా నిఘా వేసి ఉంచాలి . చెడు మార్గంలో వెళితే వాటి వల్ల కలిగే నష్టాలు అనర్థాలు వాటికి బానిసై వారి జీవితము సర్వనాశనం అవుతుంది. మీ పిల్లలకు ఎక్కువ సమయము చదువు పైన కేటాయించే విధంగా చూడాలి సెల్ ఫోన్లకు ఆకర్షణ అయితే దాని వల్ల కలిగే నష్టం చాలా పెద్దగా ఉంటుంది వీలైతే తల్లిదండ్రులు సెల్ ఫోన్ బదులు ఇంట్లో ఒక మంచి కంప్యూటర్ తెప్పించి అందులో ఏం చేస్తున్నాడో అనే విషయాన్ని పై తల్లిదండ్రులు ప్రత్యేకంగా నిగామించితే వాళ్లు మంచి మార్గంలో వెళ్ళుటకు ఆస్కారం ఉంటుందని తెలియజేశారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సంప్రదించి వారికి ఎన్ని మార్కులు వస్తున్నాయి ఏ విధంగా చదువుతున్నాడు అనే విషయాన్ని ప్రతి ఒక్క తల్లిదండ్రులు గమనిస్తే వారు ఈ వయసు నుంచి ముందుకు వెళ్లి మంచి భవిష్యత్తుతో వారు ముందుకు నడుస్తారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో. మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి సీతారాం రెడ్డి,సింగల్ విండో చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి,మండల కన్వీనర్ దిలీప్ కుమార్ రెడ్డి,ఎంపీడీవో వాసుదేవ గుప్తా, మోడల్ స్కూల్ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి సుబ్బరామిరెడ్డి, సుభద్రమ్మ,జయంత్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి,కృష్ణ యాదవ్ ఈశ్వర్ రెడ్డి కంది శ్రీనివాసులు,విద్యార్థులు తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# విద్యార్థులకు తల్లిదండ్రులే గురువులు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 5 : విద్యార్థులకు తల్లిదండ్రులే మొదటి గురువులని మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ నీలావతి అన్నారు. శుక్రవారం ఆదర్శ పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న పీడీ ప్రసంగించారు. చదువులో విద్యార్థులు ఎదగాలంటే తల్లిదండ్రులు వారికోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించాలని అన్నారు. పిల్లల పట్ల స్నేహభావంగా మెలగాలని పేర్కొన్నారు. చదువులో వెనుకబడిన పిల్లలను తల్లిదండ్రులే ప్రోత్సహించాలని సమాజంలో మార్పులకు అనుగుణంగా తమ పిల్లల అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. ఇటీవల జరిగిన జూనియర్ ఇంటర్ ఫలితాలలో కళాశాలలో ఉత్తమ మార్పులు సాధించిన విద్యార్థులను బీడీ లీలావతి సత్కరించారు ఆదర్శ పాఠశాల కెమిస్ట్రీ,ఫిజిక్స్ బోటనీ, లెక్చరర్లు హాజీ భాష కృష్ణుడు తమ వంతు ప్రోత్సాహంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బహుమతులతో అభినందించారు గడచిన ఇంటర్ ఫలితాలలో ఓటని నందు 13 మంది కెమిస్ట్రీ నందు 12 మంది ఫిజిక్స్ నందు 7 మంది 60కి 60 మార్కులు సాధించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అబ్దుల్ రఫీ విద్యా కమిటీ చైర్మన్ రమేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కనకాద్రిపల్లె జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థి చేతులు విరిగిన వైనం

## ఆవేదన వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

కొలిమిగుండ్ల (పల్లెవెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్:-

నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం కనకాద్రి పల్లె గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ నందు 9వ తరగతి చదువుతున్న శివ %ూ/ూ% మల్లయ్య అనే విద్యార్థి మరో విద్యార్థి ఉపాధ్యాయులు చూస్తుండగానే తోసుకున్నారని అందులో భాగంగా విద్యార్థి శివ ఎడమ చేయి రెండు చోట్ల విరిగింది వెంటనే తల్లిదండ్రులు తాడిపత్రి హాస్పిటల్ తీసుకెళ్లగా చేయి విరిగిందని ఆపరేషన్ చేయాలని తెలిపారు అన్నారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఉన్న విద్యార్థికి చేయి విరగడం అంటే ఉపాధ్యాయుల నిర్లక్ష్యమేనని ఉపాధ్యాయులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకొని విద్యార్థి శివకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు జిల్లా ఉన్నతాధికారులను కోరారు.

# మన పిల్లల భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం

## ఏపీ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ





ఆదోని రూరల్ పల్లె వెలుగు డిసెంబర్ 05

స్వర్ణాంధ్ర రాష్ట్రంలో మన భావితరాల భవిష్యత్తు బాగుపడాలంటే ఒక్క మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ తోనే సాధ్యమని ఏపీ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆరెకల్ రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఆరెకల్ గ్రామంలో మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ అనేది రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున కార్యక్రమం అందులో ప్రజాప్రతినిధులు భాగం అవ్వడం అనేది మంచి ఆలోచన అందులో భాగంగా ఇక్కడికి రావడం సంతోషకరం. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం విద్యా వ్యవస్థ మరింత మెరుగుపడటానికి ఉపయోగపడుతుంది.. పాఠశాలలో త్రాగునీరు, కోతుల బెడద మరియు కాంపౌండ్ వాల్ సమస్యలు ఉన్నాయని ప్రిన్సిపల్ శ్రీదేవి గారు తమ దృష్టికి తీసుకురావడం జరిగింది సమస్యలు గురించి మాట్లాడుతూ సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషిచేస్తాం అని అన్నారు.అలాగే పోటీ పరీక్షల లో మరియు క్రీడా రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది అనంతరం విద్యార్థులు వారి తల్లితండ్రులతో బాల్యవివాహాల నిర్మూలన గురించి ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు రామకృష్ణ ను ఘనంగా సన్మానించారు.అలాగే పాఠశాల వంటగది, స్టోర్ రూమ్ పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు, సిబ్బంది ,%ూవీజ% చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు మరియు టీడీపీ నాయకులు పాల్గొనడం జరిగింది..

# విద్యార్థుల ఉన్నతిలో ఉపాధ్యాయుల కీలకపాత్ర..





## ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి..

మహానంది, పల్లె వెలుగు

విద్యార్థుల ఉన్నతిలో ఉపాధ్యాయుల కీలకపాత్ర అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం తిమ్మాపురం లోని ఏపీ మోడల్ స్కూల్లో నిర్వహించిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఏర్పాటుచేసిన శాస్త్ర సాంకేతిక విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తిలకించి అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు విద్యార్థినిలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి పౌరులు అన్నారు. నేడు ప్రభుత్వ స్కూల్లో సీట్లు దొరకటం లేదని,ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ఎంతో ఉన్నతవిద్య అనుభవజ్ఞులు ఉన్నారని, అందరూ ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరం అన్నారు.త్వరలో పాఠశాల కాంపౌండ్ వాల్ పూర్తి చేస్తామన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కేసి కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, మండల కన్వీనర్ కంచర్ల శివయ్య, తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు ఉల్లి మధు, ఆత్మకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ భోగ్యం లాలమ్మ,సర్పంచ్ అస్లాం భాష, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి,ఎంపీడీవో మహబూబ్ దౌలా, ఎస్ ఐ ఎన్ రామ్మోహన్ రెడ్డి,ఎంఈఓ రామ సుబ్బయ్య, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి, విద్యుత్ శాఖ ఈ ప్రభాకర్ రెడ్డి, జనసేన మండలాధ్యక్షుడు మారెడ్డి రామయ్య, కూటమి నేతలు చక్రపాణి,నల్లబోతుల మల్లికార్జున,భాష్యం రాముడు గౌడ్, దస్తగిరి, ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం





నందవరం పల్లె వెలుగు డిసెంబర్ 05

విద్యార్థులు పునాది నుంచే సత్ప్రవర్తనతో మెలగాలని ప్రధానోపాధ్యాయులు బందే నవాజ్ తెలిపారు.గురువారం నందవరం మండలం హలహర్వి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,డిపిఈపి పాఠశాలలో జరిగిన మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల 3.0 ఆత్మీయ సమావేశం ప్రధానోపాధ్యాయుల బందే నవాజ్,బసవరాజు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దావీదు,గ్రామ టిడిపి అధ్యక్షులు ఎర్రన్న, క్లస్టర్ ఇంచార్జ్ బోయ నాగరాజు,టిడిపి మండల కార్యదర్శి ప్రభుదాసు,మాజీ సర్పంచ్ దాసు,నాయకులు జగన్నాథ్ రెడ్డి, బోయ వెంకట రాముడు,బోయరాగప్ప, ఎర్రం నాయుడు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ లో ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దబడడానికి ఉపాధ్యాయుల స్ఫూర్తి ఎంత కీలకమో తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ప్రధానమన్నారు.రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రపంచ దేశాల్లోని మెరుగైన విద్యా విధానాలను పరిశీలించి,రాష్ట్రంలో అమలు చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ తల్లికి వందనం నెరవేర్చి విద్యార్థుల తల్లిదండ్రులకు సీఎం చంద్రబాబు భరోసా కల్పించారన్నారు.పాఠశాలలో టీచర్ల కొరత లేకుండా మెగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయులను భర్తీ చేశారన్నారు.ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సహకారంతో పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తూ,మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధ్యానత ఇస్తున్నారన్నారు.విద్యార్థి విద్యార్థినుల తల్లిదండ్రులు తమ పిల్లలను పనికి తీసుకు వెళ్లకుండా పాఠశాలకు పంపించి వారి బంగారు భవిష్యత్తును కాపాడాలన్నారు. అనంతరం విద్యార్థిని,విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్లు,నాయకులు ఏసేపు,కార్పెంటర్ కాజా,గొల్ల రవి,తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.





# బాలికల విద్యాలయంలో బడి వైపుకు ఒక అడుగు

దొర్నిపాడు డిసెంబర్ 5 పల్లె వెలుగు న్యూస్

దొర్నిపాడు మండలంలో గల అన్ని పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు ,అందులో భాగంగా కస్తూరి బా బాలికలవిద్యాలయంలో బడివైపుకు ఒక అడుగు అనే కార్యక్రమాన్ని ఎస్ ఓ ,జయమణి ఆధ్వర్యంలో పేరెంట్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పశు వైద్యాధికారిచిన్న బాబు, ఈవోపీఆర్డి శివ ,హాజరయ్యారు, ఈ సందర్భంగా చిన్న బాబు మాట్లాడుతూ విద్యార్థులకు తొలి అడుగు పాఠశాల విద్యతోనే ప్రారంభమవుతుందని ఆయన అన్నారు, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు, అనంతరం కార్యక్రమానికి హాజరైన గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్య యొక్క ప్రాముఖ్యత, విలువలను గురించి విద్యార్థులకు ఉపదేశించారు, పాఠశాల ఎస్ఓ జయమని,మాట్లాడుతూ విద్యార్థులకు విద్య తోపాటు ఆటపాటలు,అల్లికలు మొదలుకు వాటిపై శిక్ష ఇస్తున్నామన్నారు,

ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు పంచాయతీ కార్యదర్శి సుధీర్ కుమార్,మహిళా పోలీసులు ,పాఠశాల చైర్మన్ నాగమల్లేశ్వరి, వైస్ చైర్మన్ భూపాల్ రెడ్డి ,ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు



# రాష్ట్రపతి ద్రౌపదిముర్మును కలిసిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, దంపతులు .

**పల్లె వెలుగు ఢిల్లీ.**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ను న్యూ ఢిల్లీలో శుక్రవారం రాష్ట్రపతి భవనంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి లు మర్యాద పూర్వకంగా కలిచారు. దేశ సేవలో కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సాధ సిధాగా, వ్యక్తిత్వం, వినయంతో కూడిన ఆమె ఆప్యాయత పలకరింపు మాకు ఎంతో ప్రేరణ ఇచ్చాయని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు అన్నారు.

# తల్లిదండ్రుల పరివేక్షణతో.. విద్యార్థులకు భవిష్యత్తు.

### ఎస్ ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి.



**మహానంది, పల్లె వెలుగు**

యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా సన్మార్గంలో నడిచేలా తల్లిదండ్రుల పరివేక్షణ ఉండాలని మహానంది ఎస్ఐఎన్. రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహానందిలోని గిరిజన పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల బంగారు భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే ఉంటుందన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నతంగా చదువుకోవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కలిగిన విద్యను అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# కేజీబీవీ పాఠశాలలో మెగా పిటిఎం సమావేశం..



**కోసిగి, డిసెంబర్ – 5 (పల్లెవెలుగు):** కర్నూలు జిల్లా కోసిగి మండల కేంద్రంలో శ్రీ చౌడేశ్వరి పాఠశాల మరియు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మెగా పిటిఎం పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. ముందుగా పాఠశాల హెచ్ఎం కృష్ణమూర్తి మరియు ఎస్ ఓ షబానా అజ్మీన్, ఆధ్వర్యంలో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కోసిగి ఎంపీడీవో మహబూబ్ బాషా, మండల విద్యాధికారి బాలయ్య పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా విద్యార్థిని విద్యార్థుల చదువులపై వారి క్రమశిక్షణల గురించి ఇతర రంగాల్లో రాణించాలని, పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణతలు సాధించాలని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ చౌడేశ్వరి పాఠశాల ఎస్ఎంసి కమిటీ సభ్యులు ఆదిశేషులు, వెంకోబా, లక్ష్మీదేవి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మంచి సేవలు అందించండి..





### పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి.

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సచివాలయ సిబ్బంది సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీమతి ఎమ్మెల్యే చరితరెడ్డి మాట్లాడుతూ మండలంలో 14 సచివాలయాలు గాను సిబ్బంది 113 మంది పని చేస్తున్నారు కొన్ని సచివాలయాలలో సక్రమంగానే పనిచేస్తున్న మరి కొందరు పైన విమర్శలు వెలువెత్తుతున్నాయి, కొన్ని గ్రామ సచివాలయంలో సమయపాలన అస్సలు పాటించడం లేదు ఎప్పుడు వస్తున్నారు ఎప్పుడు వెళ్తున్నారు తెలియని పరిస్థితి ఉందని నా దృష్టికి వచ్చినది కనుక ప్రజలతో గ్రామ నాయకులతో కలిసి మంచి సేవలు అందించడానికి పని చేయాలనిత సూచించారు, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయాలి, సంక్షేమ సేవలను వారి ఇంటివద్దే అందించాలి, ఫిర్యాదులను పరిష్కరించాలి, మరియు విపత్తు సమయాల్లో అదనపు బాధ్యతలు నిర్వర్తించాలి, తద్వారా ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందుతాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు అర్థమయ్యేలా ప్రజలకు వివరించి, వాటిని సమర్థంగా అమలు చేయాలి.ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలను వారి ఇళ్ల వద్దకే తీసుకెళ్లి అందించాలి.తమ పరిధిలోని పౌరుల సమాచారాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు సేకరించి, అప్‌డేట్ చేయాలి.

ఫిర్యాదుల పరిష్కారం: సచివాలయాలకు వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, వాటిని నిరంతరం పర్యవేక్షించాలి.డిజిటల్ సేవలు, సాంకేతికతను ఉపయోగించి పనులను వేగంగా, పారదర్శకంగా పూర్తి చేయాలి.

ఈ విధంగా పనిచేయడం ద్వారా గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలవగలరు అని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడం గారు సూచించిన ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి ఒక్క గ్రామ సచివాలయాన్ని కచ్చితంగా మండల స్థాయి అధికారులు తనిఖీ చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ప్రజలకు మంచి సేవలు అందించి సరైన మార్గంలో తీసుకెళ్లందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. సచివాలయ సిబ్బంది కచ్చితంగా గ్రామంలోని వారి కేటాయించిన కాలనీలను సంప్రదించి అక్కడ ఏ సమస్య ఉందో గుర్తించి వాటి పరిష్కారం చూసే విధంగా చూడాలని ఆదేశించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వాసుదేవ గుప్తా తాసిల్దార్ వెంకటరమణ, మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ దేశం సత్యనారాయణ రెడ్డి, మండల కన్వీనర్ పంట దిలీప్ కుమార్ రెడ్డి, అగ్రికల్చర్ స్టేట్ డైరెక్టర్ ఒడ్డు లక్ష్మీదేవి,అనసూయమ్మ , టిడిపి సీనియర్ నాయకులు సీతారాం రెడ్డి, మండల అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదోని జిల్లా సాధించేందుకు

# ఏ త్యాగానికైనా సిద్ధం







### ఆదోని జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీకి సంపూర్ణ మద్దతు ప్రకటించిన వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి

**ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 5**

ఆదోని జిల్లా సాధించేందుకు ఏ త్యాగానికైనా సిద్ధమని వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి తెలిపారు, ఆదోని జిల్లా కావాలని ఆదోనిలో 20 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి, దీక్షా శిబిరంలో ఉన్న ఆటో యూనియన్ సభ్యులకు పూలమాలలు వేసి,ఆదోని జేఏసీ కమిటీకి సంపూర్ణ మద్దతును ప్రకటించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదు నియోజకవర్గాలు అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా చేసుకోవడం ఎంతో ముఖ్యమని జిల్లా ఏర్పాటుకు ప్రతి నియోజకవర్గంలోని అన్ని గ్రామల నుండి ప్రజా ఉద్యమం మొదలు కావాలని, పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి ఉద్యమబాట చేపడితే ఆదోని జిల్లా తప్పకుండా వస్తుందని, ప్రతి ఒక్కరు జిల్లా కోసం స్పందించి పోరాడాలి అన్నారు, ఏది ఏమైనా 13 జిల్లాలు ఉన్న మన రాష్ట్రాన్ని 26 జిల్లాలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే దక్కిందని గుర్తు చేశారు, ఆదోని జిల్లా అయితే 30 కిలోమీటర్ల లోపే ఈ ఐదు నియోజకవర్గాలు ఉన్నాయి కాబట్టి పరిపాలన సౌలభ్యం సులభం అవుతుందని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మనకు దగ్గరలోనే ఉంటాయి కాబట్టి ప్రజల అవసరాలు త్వరగా తీరుతాయని, పరిశ్రమలు, వ్యాపార, విద్య, వైద్యం, ప్రతి పేదవారికి అందుబాటులో ఉంటుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు హలిగేర కేశం వెంకటరెడ్డి, మల్లికార్జున రెడ్డి, ఆస్పరి జడ్పిటిసి దొరబాబు, ఎంపీపీ భర్త రామాంజనేయులు, వైస్ ఎంపీపీ రాజన్న గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు వెంకటరెడ్డి, పెద్దిరెడ్డి, నాగిరెడ్డి, నారాయణరెడ్డి, విరుపాక్షి రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, శివ రెడ్డి, కౌలుట్లయ్య, వెంకటరామిరెడ్డి, తెర్నేకల్ సర్పంచ్ అరుణ్ కుమార్,హొలగుంద మండల కన్వీనర్ షఫీ, హాలహర్వి కన్వీనర్ రామిరెడ్డి, యం.పి.టి.సిలు మల్లికార్జున, శ్రీనివాసులు, కేంటప్ప, నాయకులు అశోక్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ములుగుందం ప్రభాకర్ రెడ్డి, ప్రహల్లాద్ రెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి,రాఘవేంద్ర రెడ్డి, వివిధ మండలాల నుండి నాయకులు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు

# శివరాత్రి ఏర్పాట్లపై అధికారులతో ప్రాథమిక సమావేశం







**పల్లె వెలుగు శ్రీశైలం..**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 08వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరుగనున్నాయి. మహాశివరాత్రి పర్వదినం ఫిబ్రవరి 15తేదీన రానున్నది.

11 రోజులపాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించేందుకు కార్యనిర్వహణాధికారివారు శ్రీ యం. శ్రీనివాసరావు, దేవస్థానం యూనిట్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షకులు, మరియు వైదికకమిటీతో ప్రాథమిక సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో ముందుగా గత సంవత్సరపు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై రూపొందించిన డాక్యుమెంటరీ ప్రదర్శించబడింది. తరువాత కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాయంత్రాంగం, ధర్మకర్తల మండలి సహాయ సహకారాలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది అందరు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్క ఉద్యోగి కూడా భక్తుల సౌకర్యాల పట్ల పూర్తి శ్రద్దవహించాలన్నారు. ముఖ్యంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్ని విభాగాల వారిని ఆదేశించారు. అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు,ఆయా విభాగాలపరంగా చేపట్టాల్సిన చర్యలకు తగు ముందస్తున్న ప్రణాళికలను (యాక్షన్ ప్లాన్) రూపొందించాలన్నారు.ఏర్పాట్లలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లకు సిద్ధం కావాలన్నారు.గత సంవతర్సరం కంటే కూడా ఈ సంవత్సరం భక్తులరద్దీ పెరిగే అవకాశం ఉందన్నారు. అందుకే అన్నీ ఏర్పాట్లు కూడా గత సంవత్సరం కంటే కూడా అధికస్థాయిలో చేయాలన్నారు.ముఖ్యంగా గత సంవత్సరం కంటే కూడా ప్రతీచోటకూడా అవకాశం మేరకు 20శాతం నుంచి 30శాతం దాకా అదనపు ఏర్పాట్లు ఉండాలన్నారు.బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 8వ తేదీ ప్రారంభమవుతున్నప్పటికీ, ముందస్తుగానే భక్తులు క్షేత్రానికి చేరుకుంటారని చెబుతూ అన్ని ఏర్పాట్లు కూడా ముందస్తుగా పూర్తికావడం తప్పనిసరి అన్నారు. ఏర్పాట్లన్నీ కూడా జనవరి మాసం చివరిలోగా పూర్తయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. దేవస్థానం ఉద్యోగులందరు కూడా సమర్థవంతంగా విధులు నిర్వహించి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. దేవస్థానం అన్ని విభాగాలు కూడా సమిష్టిగా పరస్పర సమన్వయంతో ఉత్సవ నిర్వహణలో విధులు నిర్వహించాలన్నారు.అనంతరం కార్యనిర్వహణాధికారి విభాగాల వారీగా బ్రహ్మోత్సవ ఏర్పాట్లకు సంబంధించిన అంశాలను గురించి కూలంకుషంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయా విభాగాధిపతులకు, పర్యవేక్షకులకు పలు ఆదేశాలు జారీ చేశారు.వైదిక సిబ్బంది మరియు ఆలయ విభాగాధికారులు పరస్పర సమన్వయంతో ఉత్సవాలలో జరిగే ఆయా కైంకర్యాలన్నీ ఎలాంటిలోటు లేకుండా సంప్రదాయబద్దంగా జరిపించాలన్నారు.ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఆలయవిభాగానికి సూచించారు. తరువాత ఉత్సవాలలో నిర్వహించాల్సిన ఆయా వైదిక కార్యక్రమాలు, వాహనసేవలు, స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాల సమర్పణ, ఉత్సవాల సమయములో ఆలయ వేళలు, దర్శనం ఏర్పాట్లు మొదలైన వాటి గురించి చర్చించారు. ఉత్సవాల యందు ఆయా కైంకర్యాలలో సమయపాలనను ఖచ్చితంగా పాటించాలన్నారు.అదేవిధంగా మహాశివరాత్రి రోజైన ఫిబ్రవరి 15న జరిగే ప్రభోత్సవం, పాగాలంకరణ, బ్రహ్మోత్సవ కల్యాణం, ఆ మరునాడు జరిగే రథోత్సవం తదితర కార్యక్రమాలకు సంబంధించి తగు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. అనంతరం పాదయాత్రతో వచ్చే భక్తుల సౌకర్యార్థం నాగలూటి, పెద్దచెరువు, భీమునికొలను, కైలాసద్వారం, సాక్షిగణపతి మొదలైన చోట్ల చేయవలసిన ఏర్పాట్ల గురించి చర్చించారు. అటవీశాఖ వారి సహకారముతో నడకదారిలో వచ్చే భక్తులకు ఆయా ఏర్పాట్లను కల్పించాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. ముఖ్యంగా శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు, జ్యోతిర్ముడి సమర్పణకు చేయాల్సిన ఏర్పాట్లు మొదలైనవాటి గురించి పలు ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా మహాశివరాత్రికి వచ్చే భక్తులు సేదతీరేందుకు ఆరుబయలు ప్రదేశాలలో పైప్ పెండాల్స్, షామియానాలు మొదలైన వాటిని ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వీటివద్ద తగినంత విద్యుద్దీపాల ఏర్పాటు ఉండాలన్నారు. అదేవిధంగా తగినన్నీ శౌచాలయాలు ఉండాలన్నారు.

క్యూకాంప్లెక్స్ నందు మరియు క్యూలైన్ల యందు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా దర్శనానికి వేచివుండే భక్తులకు నిరంతరం మంచినీరు, అల్పాహారం మొదలైన వాటిని అందజేస్తుండాలని అన్నప్రసాదవితరణ విభాగాన్ని ఆదేశించారు. ఈ విషయమై ఎటువంటి లోపాలు ఉండకూడదన్నారు. క్యూలైన్లన్నీ ధృడంగా ఉండేవిధంగా ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ప్రజాసౌకర్యాలకు (మూత్రశాలలు మరియు మరుగుదొడ్లు) అవసరమైన అన్ని మరమ్మతులు చేయించి అన్నింటిని కూడా వినియోగంలోకి వచ్చేవిధంగా తగు ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ్య విభాగపు అధికారులను ఆదేశించారు.క్షేత్ర పరిధిలో అవసరమైన చోట్ల అదనపు కుళాయిలను ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛ శ్రీశైలంలో భాగంగా క్షేత్రపరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు. గతంలో వలనే క్షేత్రపరిధిని జోన్లుగా, సెక్టార్లుగా విభజించి ఎప్పటికప్పుడు చెత్తాచెదారాలను తొలగించేవిధంగా పారిశుద్ధ్య ఏర్పాట్లు ఉండాలన్నారు. పార్కింగ్ ఏర్పాట్లు, సామానులు భద్రపర్చుగది, ట్రాఫిక్ నియంత్రణ మొదలైన అంశాలపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు మరియు భద్రతా విభాగం ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. గత సంవత్సరం కంటే కూడా ఈ సారి అదనపు ప్రదేశాలలో కూడా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. పార్కింగు ప్రదేశాల వివరాలు స్పష్టంగా తెలిసేవిధంగా సూచికబోర్డులను అధికసంఖ్యలో ఏర్పాటు చేయాలన్నారు.

బ్రహ్మోత్సవాలలో ట్రాఫిక్ నిలచిపోవడంలాంటి అంతరాయాలు లేకుండా ఉండేందుకు తగు ముందస్తు చర్యలు చేపట్టాలని భద్రతావిభాగాన్ని ఆదేశించారు. ఈ విషయమై స్థానిక పోలీస్‌శాఖవారితో తగు సమన్వయ చర్యలు చేపట్టాలని కూడా ఆదేశించారు. ఉత్సవసమయాలలో ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి రికవరీ వాహనం, టోయింగ్ వాహనాలను కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా పాతాళగంగలో కూడా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ముఖ్యంగా పాతాళగంగలో సేఫ్టీ మెష్ (రక్షణ కంచె), పాతాళగంగలో మహిళలు దుస్తులు మార్చుకునేందుకు అవసరమైన గదుల ఏర్పాటు పాతాళగంగమెట్లమార్గములో అవసరమైన మరమ్మతులు మొదలైన వాటిపట్ల శ్రద్ధ కనబర్చాలన్నారు. భక్తులరద్దీకి తగినట్లుగా అన్నప్రసాదవితరణ ఏర్పాట్లు ఉండాలన్నారు.క్షేత్రపరిధిలో అన్నదానం చేసే స్వచ్ఛందసేవాసంస్థలకు దేవస్థానం పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఉత్సవాలలో పండుగ వాతావరణం ఉండేవిధంగా విద్యుద్దీపాలంకరణ ఉండాలని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా ఆరుబయలు ప్రదేశాలలో తగినంతగా విద్యుద్దీపాల ఏర్పాటు ఉండాలన్నారు.ఉత్సవాలలో పుష్పాలంకరణను సంప్రదాయబద్దంగా మరియు ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని ఉద్యానవన అధికారిని ఆదేశించారు. భక్తులను అలరించేందుకు ధార్మిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ప్రజాసంబంధాల విభాగాన్ని ఆదేశించారు. వేదసంస్కృతి, సనాతనధర్మంపై అవగాహన కలిగించే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.

## నీళ్లు తీసుకురావడానికి వెళ్లి శవమైన భార్య..



**కోసిగి, డిసెంబర్ - 5 (పల్లెవెలుగు):** సుమారు ఒకటిన్నర సంవత్సరం క్రితం మృతురాలికి కోసిగి మండలం దుద్ది గ్రామానికి చెందిన చింతమాను నరసింహులు %ూ/శీ% ముకయ్య కు దుద్ది గ్రామంలో వ్యక్తితో వివాహమైంది. వీరికి ఇంకా పిల్లలు లేరు. సదరు నరసింహులు దుద్ది గ్రామంలో 06 ఎకరాల భూమిని కౌలుకు చేస్తున్నాడు. కాగా శుక్రవారం ఉదయం 06.00 గంటల సమయంలో నరసింహులు పొలానికి నీళ్లు కట్టడానికి వెళ్లగా తర్వాత సుమారు 09.00 గంటల సమయంలో మృతురాలు నరసింహులుకు అన్నం తీసుకొని వెళ్ళినది. తర్వాత ఇరువురు కలిసి తమ పొలానికి మందు కొట్టాలని, నరసింహులు డ్రమ్ముతో మందు కొడుతుండగా మృతురాలు అక్కడికి సమీపంలో గల పెద్ద నీటి సంపు నుండి నీళ్లు తెచ్చి నరసింహులు కు పోస్తుండెను. ఈ క్రమంలో నీళ్లు తెచ్చే సమయంలో ఎంతసేపటికి రాకపోవడంతో నరసింహులు వెతుక్కుంటూ సంపు పక్కనే గల భావి దగ్గరకి రాగా బావిలో బిందెలు తెలుతుండగా, అందులో తన భార్య ప్రమాదవశాత్తు పడిందేమో అనే అనుమానంతో నరసింహులు అందులోకి దూకి వెతకగా దొరకలేదు. దీంతో గట్టిగ అరవగా చుట్టుపక్కల పొలాల వాళ్ళు వచ్చి బావిలో దూకి వెతకగా మృతురాలు నీటిలో మునిగి చనిపోయి ఉండినది. అంతట మృతురాలు బంధువులు నిజంగా కాలు జారి ప్రమాదవశాత్తు అందులో పడి చనిపోయినదా లేక మరే ఇతర కారణాల వలన చనిపోయినదా అని పిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసుకుని కోసిగి ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీకు కట్టుబడి నంద్యాలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం.





**“32 లక్షల రూపాయల నిధులతో సలీం నగర్ బ్రిడ్జ్ నుండి శ్యాం నగర్ వరకు నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం” ఎన్ ఎం డి ఫిరోజ్, ప్రధాన కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని సలీం నగర్ నుండి శ్యాం నగర్ వెళ్లే మార్గంలో రోడ్డు నిర్మాణ పనులను తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్ పరిశీలించడానికి విచ్చేయడంతో వార్డు ప్రజలు వారిని ఘనంగా స్వాగతం పలికారు.నంద్యాల సలీం నగర్ బ్రిడ్జ్ నుండి హనీఫ్ నగర్ ప్రాంతానికి కనెక్ట్ చేసే మార్గంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి 32 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించడం జరిగింది.ఈ మార్గం ద్వార రోజువారీ వేలాది మంది ప్రజలు ఈ రోడ్డు గుండా ప్రయాణిస్తారు..మట్టి రోడ్డు గుంతలా మయం అయిపోవడంతో ప్రజలు చాల ఇబ్బందులకు గురయ్యేవారు,రాత్రులు వీధి దీపాలు లేకపోవడంతో ప్రజలు చిమ్మ చీకటిలో అటుగా వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి ఉండేదన్నారు.గత ఎన్నికల ప్రచారంలో ఈ ప్రాంతానికి విచ్చేసిన ఎన్ ఎం డి ఫిరోజ్ కి స్థానిక ప్రజలు, చుట్టూ ప్రక్కల వార్డు ప్రజలు, మస్జీద్ మరియు చర్చి కమిటీ సభ్యులు ఈ రోడ్డు ను నిర్మించాలని కోరడంతో వారికి తప్పక రోడ్డు వేయిస్తామని హామీనివ్వడం జరిగిందన్నారు.ఇచ్చిన మాటను నిజం చేస్తూ వీధి దీపాలు ఏర్పాటు చేయించి, డ్రైనేజీ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు.ఈ రోజు నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభించి ఈ ప్రాంత ప్రజల కష్టాన్ని శాశ్వతంగా పరిష్కరించబోతున్నమని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వం ఒక్క చిన్న రోడ్డు వెయ్యకుండా నంద్యాలను అన్ని విధాలుగా సర్వనాశనం చేసిందన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యినప్పటి నుండి ఎన్ ఎం డి ఫరూక్ నాయకత్వంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.నంద్యాలలో అన్ని ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణాలు చేపట్టి నంద్యాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దస్తగిరి,మాజీ కౌన్సిలర్లు కొండారెడ్డి, కృపాకర్ వార్డు నాయకులు భాస్కర్, హరూన్ బేగ్,బాలకృష్ణ, ఖాజా,నూర్ బేగ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.



## తిమ్మనాయుని పేట లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించిన పాస్టర్ తిమోతి,పాస్టర్ కీర్తనమ్మ

కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్:- కొలిమిగుండ్ల మండలంలోని తిమ్మనాయనపేట గ్రామంలో క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై ప్రార్థనల్లో పాల్గొన్నారు.పాస్టర్ తిమోతి, పాస్టర్ కీర్తనమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో పలు ఈ కార్యక్రమంలో పలు ప్రాంతాల నుండి దైవజనులు విజయ్ పాస్టర్ ఇమ్మానుయేలు ముత్తాయి బాబు పాస్టర్ నిరంజన్ దిలీప్ ఓబులేసు చిన్నన్న టుట్టయ్య అందరూ కలిసి దాదాపు 6 గంటల సమయం నుండి 10:30 వరకు ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనా గీతాలు, దీపారాధన కార్యక్రమాలు నిర్వహించగా, పాల్గొన్న భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలోమునిగిపోయారు. యేసు జననం మానవాళికి అందించిన శాంతి, ప్రేమ, సేవ భావజాలాన్ని తమ జీవితాల్లో ఆచరణలో పెట్టాలని పాస్టర్లు పిలుపునిచ్చారు.గ్రామ ప్రజలు దీపాలు వెలిగిస్తూ తమ కుటుంబాల శాంతి%-%సంపద కోసం ప్రార్థించారు. బాలల ప్రత్యేక గీతాలు, యువత అందించిన బైబిల్ సందేశాలు కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.కార్యక్రమం ముగింపు సందర్భంగా పాస్టర్ తిమోతి, పాస్టర్ నర్సమ్మ గ్రామంలోని ప్రతి కుటుంబానికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామఅభివృద్ధి,సామరస్యానికి అందరూ కలసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని చర్చి సభ్యులు సమిష్టిగా విజయవంతం చేశారు.

## 7న ఐక్య క్రిస్మస్.. విజయవంతం చేయండి

### - మత సామరస్యాన్ని చాటే వేదిక ఇది
### - కర్నూలు డయాసిస్ బిషప్ గోరంట్ల జ్ఞాన్నేష్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు నగరంలో ఈ నెల 7న (ఆదివారం) నిర్వహించే ఐక్య క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేయాలని కర్నూలు డయాసిస్ బిషప్ గోరంట్ల జ్ఞాన్నేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం నంద్యాల చెక్ పోస్ట్‌లోని బిషప్స్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్నూలు సిటీ పాస్టర్స్ ఆధ్వర్యంలో స్థానిక కోల్స్ కాలేజీ మైదానంలో ఆదివారం సాయంత్రం ఈ వేడుకలు ఘనంగా జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా సీఎస్ఐ నంద్యాల డయాసిస్ బిషప్ కామనూరి సంతోష్ ప్రసన్నరావు హాజరవుతారని తెలిపారు. ఈ వేడుకలు కేవలం క్రైస్తవులకు మాత్రమే పరిమితం కాదని, కర్నూలు నగర పౌరుల సమైక్యతను, మత సామరస్యాన్ని చాటిచెప్పే వేదిక అని పేర్కొన్నారు. కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా నగరంలోని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు. హాజరైన వారందరికీ క్రిస్మస్ విందు ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో ఫాదర్లు కె.ప్రతాపరెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధార్ అప్డేట్ తప్పనిసరిగా చేయించుకోవాలి






పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ప్రతి ఒక్కరూ ఆధార్ అప్డేషన్ తప్పక చేయించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాస్థాయి ఆధార్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ రాము నాయక్ మాట్లాడుతూ ఆధార్ కార్డు కలిగిన ప్రతి వ్యక్తి తప్పనిసరిగా తమ ఆధార్ అప్డేషన్ చేయించుకోవాలన్నారు. ఆధార్ అప్డేషన్ కార్యక్రమాలు ఆధార్ నమొదు కెంద్రాలలొ నిర్వహించడం జరుగుతుంది. 5 నుంచి15 సంవత్సరాలు దాటిన పిల్లలు తమ బయోమెట్రిక్ అప్డేట్ తప్పనిసరిగ చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవడం, విద్యాసంస్థల్లో ప్రవేశం, బ్యాంకుల్లో ఖాతాలు తదితర అవసరాలకు ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రస్తుతం బిడ్డపుట్టిన వెంటనే శిశుకు కూడా ఆధార్ కార్డు ఇచ్చేలా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

### శిశు ఆధార్ నమోదు, అప్డేట్ తప్పనిసరి

బిడ్డ పుట్టిన వెంటనే ప్రతి శిశువుకు ఆధార్ నమోదు చేయించడంతో పాటు ఐదేళ్లు పూర్తయిన వెంటనే బయోమెట్రిక్ నమోదు చేయించాలని ఆ దిశగా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు “శిశు ఆఫ్” ద్వారా తల్లిదండ్రుల ఆధార్ వివరాల ఆధారంగా తప్పనిసరిగా ఆధార్ నెంబర్ నమోదు చేయాలని.. 5 సంవత్సరాల 4 నెలలు పూర్తి అయిన తర్వాత పిల్లల ఫింగర్ ప్రింట్ తో బయోమెట్రిక్ సీడింగ్ చేయించాలన్నారు. ఈ ప్రక్రియను వైద్య ఆరోగ్య శాఖ, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో చేపట్టాలన్నారు.

## విద్యార్థుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం:రవీంద్రారెడ్డి





కాశి నాయన డిసెంబర్ 5 (పల్లె వెలుగు)

పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కాశి నాయన మండలం నరసాపురం లో జరిగిన మెగా పేరెంట్స్- టీచర్స్ మీట్ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో ఈ సమావేశాలను నిర్వహిస్తుందన్నారు. విద్యార్థుల బాగోగులపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఏ విధంగా శ్రద్ధ చూపుతోందో అనేదానికి ఈ కార్యక్రమమే నిదర్శనం అన్నారు.విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ ఉండడంతో ఎప్పటికప్పుడు నూతన వరవడితో ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉద్దేశంతో సన్న బియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే అన్నారు.. విద్యార్థుల అభివృద్ధి కోసం తల్లికి వందనం, విద్యా కానుక, నాణ్యమైన భోజనం, మొదలైన సంక్షేమ అభివృద్ధి పథకాలను విద్యార్థుల కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కావున ప్రతి విద్యార్థి పట్టుదలతో చదువుకొని గ్రామం, మండలం, జిల్లాకే కాకుండారాష్ట్రానికే మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.విద్యార్థులు పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.. వాటిపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించే విదంగా కృషి చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో లో టీడీపీ నాయకులు క్రిష్ణారెడ్డి,పోలిరెడ్డి,ప్రిన్సిపాల్, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు..

## దోమ్మున్నపల్లి హరిజనవాడలో దశాబ్దాల దుర్భర జీవితం

### - సురక్షిత గృహాల కోసం 100 కుటుంబాల హృదయవిదారక వినతి




పోరుమామిళ్ల డిసెంబర్ 5( పల్లె వెలుగు)

:కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలోని దోమ్మున్నపల్లి గ్రామ హరిజనవాడలో నివసిస్తున్న 9 కుటుంబాలు గత పది సంవత్సరాలుగా అనిర్వచనీయ ఇబ్బందులను ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నాయి. గ్రామానికి దూరంగా ఉన్న కొండ తిప్పులపై తాత్కాలిక గుడిసెల్లో నివసిస్తూ పాములు, తేళ్ల దాడులతో పలువురు ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి గ్రామస్తులను కలవరపెడుతోంది.వ్యవసాయ భూములు లేని ఈ కుటుంబాలు కూలీ పనులు, బేల్దారి పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాయి. అయితే సురక్షిత నివాసం లేకపోవడంతో వారి జీవితం ఎల్లప్పుడూ ప్రమాదంలోనే ఉంది. గత 10 ఏళ్లలో 18 నుండి 40 ఏళ్ల మధ్య వయస్సు గల సుమారు 15 మంది పాములు, తేళ్ల కాట్ల కారణంగా మరణించారని స్థానికులు వేదన వ్యక్తం చేస్తున్నారు.“కొండపై గుడిసెల్లో పిల్లలతో జీవించడం చాలా కష్టం. ప్రతి రోజు భయాందోళనల్లో గడుస్తోంది. కనీసం ఒక ఇంటి స్థలం ఇస్తే మా జీవితాలు రక్షింపబడతాయి” అని బాధిత కుటుంబాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.సర్వే నెంబర్లలోని ఖాళీ భూమిలో తమ కోసం ఓ చిన్న వూరు నిర్మించి ఇచ్చి తమ పిల్లలకు భద్రత కల్పించాలని గ్రామస్తులు ప్రభుత్వం, అధికారులు కలిసి చూడాలని వేడుకుంటున్నారు.దోమ్మున్నపల్లిలోని ఈ 100 కుటుంబాల జీవన పోరాటం ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సురక్షిత గృహం అనే సాధారణ అవసరం కోసం వారి పోరాటం ఎప్పటికైనా న్యాయం పొందుతుందా అనే ప్రశ్న ఇప్పుడు అందరి హృదయాల్లో మిగిలింది.

# రైతాంగ సమస్యలపై ఈ నెల 10న రాష్ట్ర వ్యాప్త ఆందోళన జయప్రదం చేయండి సిపిఐ

## ఈనెల 10న తాసిల్దార్ కార్యాలయం వద్ద రైతుల సమస్యలపై ధర్నాను విజయవంతం చేద్దాం




**పూర్వం డిసెంబర్ 5 (పల్లె వెలుగు )**

రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం ఎదురుకుంటున్న సమస్యలు పరిష్కారం చేయాలని, రైతుల పట్ల కూటమి ప్రభుత్వ వైఖరి కి నిరసనగా సిపిఐ చేపట్టిన రాష్ట్ర వ్యాప్త ఆందోళన లో భాగంగా బద్వేల్ నియోజకవర్గం లో అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పీ బాలు , సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, కార్యవర్గ సభ్యులు కేశవ లు పోరుమామిళ్ల విలేకరుల సమావేశంలో రైతులకు, రైతాంగ ప్రజానీకానికి పిలుపునిచ్చారు

ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ..

రాష్ట్రప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తుందని, కనీసం గోనె సంచులను రైతాంగానికి అందించడంలో విఫలమైందని తేమ శాతం పేరుతోనూ,ధాన్యం రంగు మారిందని, తాలు, తప్పలు ఉన్నాయని ధాన్యం కొనుగోలు చేయకుండా అనేక కొర్రీలు పెడుతున్నారని ధ్వజమెత్తారు రైతులకు, ప్రతి కౌలురైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలు అందజేస్తామని చెప్పిన కూటమి సర్కారు ఒక్క పైసా కూడా అందించకుండా నమ్మించి మోసం చేసిందని, వాస్తవ సాగుదారులైన కౌలురైతులకు అన్నదాత సుఖీభవ పథకం అందించాలని కోరారు.ఎన్యూమరేషన్ పూర్తి చేసి నెల రోజులైన రైతాంగానికి నష్ట పరిహారం అందించకపోవడం రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు.కూటమి సర్కారు ఆధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్న ఉచిత పంటల బీమా పథకం ఎత్తివేసి స్వచ్ఛంద పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టడంతో బీమా ప్రీమియం భారంగా ఉండటం వలన ఎక్కువ మంది రైతులు బీమా పథకంలో చేరలేక పోయారన్నారు. ప్రకృతి వైపరీత్యాలు వల్ల పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు బీమా పరిహారం దక్కే అవకాశం లేకుండా పోయిందని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

రబీ నుండైనా ఉచిత పంటల బీమా పథకం అమలు అమలు చేయాలని కోరారు. గత రెండు 18 నెలలగా రాష్ట్ర ప్రభుత్వం రైతులను నమ్మించి మోసం చేసిందన్నారు. ఇంటికి వెళ్లి రైతును రాజును చేస్తామని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని,రైతులను రాజును చేయటం ఏమోగానీ రైతులను భికారిని చేయొద్దన్నారు. రైతుల అభివృద్ధికి పంచసూత్రాలను ప్రచారం చేస్తుందని, కూటమి సర్కారు ఆధికారంలోకి వచ్చిన తరువాత పంచ పాపాలు చేసి రైతాంగని దగా చేసిందన్నారు. నిబంధనలు సడలించి ధాన్యం,మొక్కజొన్న,
పత్తి, అరటి, పంటలను మద్దతు ధరలకు అదనంగా రాష్ట్రప్రభుత్వం బోనస్ కలిపి కొనుగోలు చేయాలి, భూమి లేని కౌలురైతులందరికి అన్నదాత సుఖీభవ పథకంతో పాటు బ్యాంకు రుణాలు, వ్యవసాయ,ఉద్యాన తదితర అన్నిరకాల పథకాలు అమలు చేయాలి. మార్కెట్ లో ధరలు పడిపోయి నష్ట పోతున్న అరటి,నిమ్మ,బత్తాయి రైతులను ఆదుకోవాలి. మొంథా తుపాను, ఆధిక వర్షాలు,వరదలు మరియు కరువు వలనకేంద్ర ప్రభుత్వం ఒక పర్యాయము వ్యవసాయ రుణాలు అన్నిటిని మాఫీ చేసి రైతులను,కౌలురైతులను ఆదుకోవాలి అన్నారు.






# మెగా పేరెంట్స్ మీటింగ్..



**కోసిగి, డిసెంబర్ - 5 (పల్లెవెలుగు):** గర్ల్స్ హైస్కూల్ మెగా పేరెంట్స్ మీటింగ్ ు ఇంచార్జ్ సందర్శన చేశారు. కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ సమావేశానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భాగంగా కోసిగి గర్ల్స్ హైస్కూల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. మెగా పిటిఎం అనేది కేవలం తల్లిదండ్రుల సమావేశం కాదూ, ఇది ఆంధ్రప్రదేశ్ విద్యా విప్లవానికి శంఖారావం. సమాజం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మన కూటమి ప్రభుత్వం విద్యను ఖర్చు కాదూ, పెట్టుబడి అని చూస్తుంది. పిల్లల భవిష్యత్తు కోసం ప్రపంచ స్థాయి మార్పులను తెచ్చేందుకు కట్టుబడి ఉంది. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల బలహీనమైన విద్యావ్యవస్థను మళ్లీ బలపరిచేందుకు భారీ సంస్కరణలు చేపట్టాం. ప్రతి పాఠశాల, ప్రతి విద్యార్థి వరకు నూతన మార్పులు తీసుకెళ్తాం. మెగా %ుూవీ 1.0 ఙ% 2.0 చరిత్ర సృష్టించాయి%ొ% ఇప్పుడు మెగా %ుూవీ% 3.0 ద్వారా రాష్ట్రాన్ని ప్రపంచానికి ఆదర్శంగా నిలబెట్టే దిశగా ముందుకు వెళ్తున్నాం. తల్లిదండ్రుల భాగస్వామ్యం లేకుండా విద్య పూర్తి కాదు. పాఠశాల%-%ఇంటి మధ్య గ్యాప్ తగ్గితే పిల్లల భవిష్యత్తు మరింత బలపడుతుంది. అందుకే ఈ కార్యక్రమాలు అత్యంత ముఖ్యమైనవి. అలాగే 2026 జనవరి లో మళ్ళీ మెగా %ంఎ% వదులుతాం మీలాంటి విద్యార్థులను ఉపాధ్యయులుగా చేస్తాం. ఇంచార్జ్ సందర్శనతో కార్యక్రమానికి ప్రత్యేకమైన విలువ పెరిగింది.

ఈ కార్యక్రమానికి విద్యార్థినుల తల్లిదండ్రులు, మండల నాయకులు ముత్తురెడ్డి, మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్సిరెడ్డి మాజీ జడ్పిటిసిలు తోవి రామకృష్ణ, జక్కినిగేని వెంకటేశు, సొసైటీ చైర్మన్ నాడినేని అయ్యన్న,వక్రని వెంకటేష్, అరివిలి వీరేష్, సాతునూరు కోసిగయ్య, హొళగుందా కోసిగయ్య, పోతుల వీరారెడ్డి, ఉప్పలపాటి అర్జున్,సొట్టయ్య, నర్సయ్య,యువత భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







## గిట్టు బాటు ధరలు కల్పించాలి..

**కోసిగి, డిసెంబర్ - 5 (పల్లెవెలుగు):** చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు శాపంగా మారిందని రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులను మోసం చేస్తూ పేరుకు మాత్రం రైతన్న మీకోసం అంటూ రైతులను మభ్యపెట్టె కార్యక్రమాలు నిర్వహిస్తుందని దానివల్ల ప్రభుత్వ ఆదాయం దుర్వినియోగం అవుతుందని రైతులకు మంచి జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో రైతు సంఘం మండల అధ్యక్షులు తాయన్న అధ్యక్షతన పార్టీ ప్రజాసంఘాల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్, సిపిఐ మండల కార్యదర్శి గోపాల్ పాల్గొని మాట్లాడుతూ సీసీఐ నిబంధనల కారణంగా రైతులు తమ పంటను దళారులకు అమ్ముకోవాల్సిన వస్తుందని తక్షణమే ఈ నిబంధనలను సవరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కిసాన్ యాప్ సీఎం యాపుల నమోదుకు రైతులు గందరగోళానికి గురవుతున్నారని, ఈ క్రాప్ నమోదు దృష్టిలో పెట్టుకొని పత్తి కొనుగోలు జరపాలని, ఈ యాప్ ల పేరుతో ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు సూచించారు. పెరిగిన వ్యవసాయ ఖర్చుల నిమిత్తం పత్తికి 12 వేల రూపాయలు గిట్టుబాటు ధర ఇవ్వాలని కోరారు. రవాణా ఖర్చు ప్రభుత్వమే పరాయించాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇన్ ఫుడ్ సబ్సిడీ పంటల బీమా ఇవ్వాలని, ఎరువులు విత్తనాలు పురుగులు మందులు యాత్రికరణ పరికరాలపై జిఎస్టి ను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇతర దేశాల నుంచి పత్తి దిగుమతి పై 11% సుంకం మినహాయింపు ఎత్తివేయాలి అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులకు 50 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు పదివేల రూపాయలు పింఛన్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రైతుల తీసుకున్న బ్యాంకు రుణాలను తక్షణమే మాఫీ చేయాలని కోరారు.

రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 10వ తేదీన జరుగు నిరసన కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పరశురాముడు సిద్దయ్య నరసింహులు వీరేష్ చార్లెస్ భీమయ్య ఆల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి సన్నిధిలో ఘనంగా "సుబ్రహ్మణ్య లిఖిత్ శర్మ" జన్మదిన వేడుకలు.

### సుబ్రహ్మణ్య లిఖిత్ శర్మకు శ్రీ కొత్తూరు సుబ్బరాయుని ఆశీస్సులు.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో "సుబ్రహ్మణ్య లిఖిత్ శర్మ" జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. నంద్యాల జిల్లా, పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన ప్రముఖ శైవక్షేత్రం అయిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య శర్మ మనవుడు, సురేష్ శర్మ కుమారుడు సుబ్రహ్మణ్య లిఖిత్ శర్మ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మరియు నాగలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం చిఎఎ సుబ్రహ్మణ్య లిఖిత్ శర్మ మరియు కుటుంబ సభ్యులకు ఆశీర్వ మంటపం నందు వేద పండితుల చేత, వేద ఆశీర్వచనం కంకణ ధారణ చేసి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులు, స్నేహితులు, పెద్దలు పలువురు సుబ్రహ్మణ్య లిఖిత్ శర్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ... ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని, భవిష్యత్తులో ఉన్నత అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షిస్తూ సుబ్రహ్మణ్య లిఖిత్ శర్మకు శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దీవెనలు మెండుగా ఉండాలని కోరారు.

# మీ పిల్లలు మీ భవిష్యత్తు కోసం మీ సహకారం అవసరం









## పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి,,,,,,





ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 5

ఎమ్మిగనూరులోని గవర్నమెంట్ జూనియర్ గర్ల్స్ కాలేజ్ మరియు గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్‌లలో నిర్వహించిన మెగా పేరెంట్స్%-%టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశమయ్యారు.ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమైనదని, వారు బాధ్యతగా ఉన్నప్పుడు మాత్రమే పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని వ్యాఖ్యానించారు. డిజిటల్ టెక్నాలజీని చదువుల కోసం మాత్రమే వినియోగించటానికి సూచిస్తూ దారితప్పించే విషయాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ప్రభుత్వం అన్ని వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు పుస్తకాలు, బ్యాగులు, షూస్, యూనిఫార్ములు మరియు “డొక్కా సిత్తమ్మ భోజన పథకం” ద్వారా పోషకాహారం అందిస్తున్నట్టు తెలిపారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు మొదటి గురువులు ఉపాధ్యాయులే అయినందున వారి సేవలను ఆయన ప్రశంసించారు.

తరువాత చదువులో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు, %చీజజ% మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు మరియు రాబోయే పరీక్షల్లో పూర్తిస్థాయిలో ప్రయత్నించి ఉత్తమ ఫలితాలు సాధించి ఎమ్మిగనూరుకు రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంక్ తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. తరువాత పాఠశాల మౌలిక సదుపాయాలు, క్రీడా సౌకర్యాలు మరియు ఇతర అవసరాలపై ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, పాఠశాల విద్య కమిటీ చైర్మన్, ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నన్ను ఆశీర్వదించడంతో సంతోషంగా ఉంది: తెలంగాణ మంత్రి

**చంద్రబాబును కలిసి తెలంగాణ గ్లోబల్ సదస్సుకు ఆహ్వానించిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**చంద్రబాబు పాలన బాగుందని కోమటిరెడ్డి కితాబు**

**జగన్ అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై చర్చించాలని హితవు**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తనను ఆశీర్వదించడంతో ఎంతో సంతోషం కలిగిందని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ వేదికగా నిర్వహించనున్న ‘తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025’కు ఆయన చంద్రబాబును ఆహ్వానించారు. ఇరువురు దాదాపు గంటన్నర సేపు సమావేశమయ్యారు.

చంద్రబాబుతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు పాలన బాగుందని కొనియాడారు. తనకు మంచి అరకు కాఫీ ఇచ్చారని, అదే విధంగా వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని బహూకరించారని తెలిపారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలవడం పట్ల చంద్రబాబు తనను అభినందించారని ఆయన వెల్లడించారు.అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్‌కు కోమటిరెడ్డి ఒక సూచన చేశారు. జగన్ అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై చర్చించాలని ఆయన సూచించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ సభకు వెళ్లి పోరాటం చేసిందని ఆయన గుర్తు చేశారు.

# అమెరికాలో అగ్నిప్రమాదం... ఇద్దరు తెలుగు విద్యార్థులకు తీవ్ర గాయాలు

**అలబామాలో అగ్ని ప్రమాదం**

**విద్యార్థులుంటున్న అపార్ట్‌మెంట్‌లో మంటలు**

**బాధితులకు అండగా నిలిచిన తెలుగు సంఘాలు**

అమెరికాలోని అలబామా రాష్ట్రంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. బర్మింగ్‌హామ్ నగరంలో తెలుగు విద్యార్థులు నివసిస్తున్న ఓ అపార్ట్‌మెంట్‌లో మంటలు చెలరేగడంతో ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లిన వీరు అలబామా యూనివర్సిటీలో చదువుకుంటున్నారు.వివరాల్లోకి వెళితే.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సుమారు 10 మంది విద్యార్థులు బర్మింగ్‌హామ్‌లోని ఒకే అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. వీరుంటున్న భవనంలో అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అపార్ట్‌మెంట్‌లో చిక్కుకున్న విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలైనట్లు తెలిసింది. వారిని మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై స్పందించిన అమెరికాలోని తెలుగు సంఘాలు, యూనివర్సిటీ అధికారులు బాధితులకు అవసరమైన సహాయాన్ని అందిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu
RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com